మనం

/manamnews
www.manamnews.com

జనం కోసం అక్షర యజ్ఞం..

తిరుపతి
సోమవారం
03-07-2023
వెల. రూ.5
• సంపుటి : 7 • సంచిక : 178
పేజీలు : 8

AMARAVATHI | TIRUPATI | KURNOOL | ELURU | VISHAKAPATNAM | ANANTHAPURAM | KADAPA | HYDERABAD | KARIMNAGAR | NIZAMABAD | NALGONDA | MAHABUBNAGAR | WARANGAL | KHAMMAM

ఆషాడ మాసం, సోమవారం, తిథి : పౌర్ణమి సా.05.08 వరకు, నక్షత్రం: మూల, ఉ : 11.01 వరకు, వర్జ్యం: రా.07.35-09.09 వరకు, దుర్ముహూర్తం: మ.12.46-01.38 వరకు, రాహుకాలం: ఉ.07.27-09.05 వరకు

తెలుగు రాష్ట్రాల్లో.. భారీ వర్షాలు 2

వాతావరణ శాఖ అలర్ట్

నేడు కేంద్ర మంత్రివర్గం భేటీ..

మంత్రివర్గంలోకి ఫడణవీస్, పలువురు కీలక నేతలు..?

ప్రధాని మోదీ అధ్యక్షతన జరగనున్న కేంద్ర కేబినెట్ భేటీపై ఆసక్తి నెలకొంది

వివరాలు.. 5లో

ఎమ్మెల్యేలందరూ నాతోనే..

ఎన్సీపీ గుర్తుపైనే ఎన్నికల్లో పోటీ..!

'మహా' రాజకీయాల్లో మరో కుదుపు..

ఉపముఖ్యమంత్రిగా అజిత్ పవార్ ప్రమాణం

అజిత్ వర్గంలోని 9 మంది ఎన్సీపీ ఎమ్మెల్యేలకు కేబినెట్‌లో చోటు

వివరాలు.. 5లో

వివేకా హత్య కేసులో కీలక పరిణామం..

దస్తగిరి అప్రూవర్‌గా మారడాన్ని సవాలు చేస్తూ పిటిషన్ దాఖలు చేసిన ఎంవీ కృష్ణారెడ్డి

ఎంవీ కృష్ణారెడ్డి పిటిషన్‌పై దస్తగిరికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ

న్యాయ సహాయం కావాలని కోరుతూ సుప్రీంను ఆశ్రయించిన దస్తగిరి

వివరాలు.. 2లో

ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

నేడు 146 కొత్త అంబులెన్స్‌ల ప్రారంభం

వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా భావిస్తోన్న మరో ప్రాజెక్టు.. 108, 104 అంబులెన్సులు

అత్యున్నత ప్రమాణాలు, అత్యాధునిక సౌకర్యాలతో అంబులెన్సుల సర్వీసులు

జెండా ఊపి కొత్త అంబులెన్సులను ప్రారంభించనున్న సీఎం జగన్

2020 జూలైలో ఒకేసారి 1088 అంబులెన్స్‌లను ప్రారంభించిన సీఎం జగన్

వారికి ఆ అర్హత లేదు

దమ్ముంటే ఆరోగ్యశ్రీపై చంద్రబాబు, లోకేష్ చర్చకు రావాలి : విడదల రజిని 2

అమరావతి, జూలై 2 (మనం న్యూస్): ప్రజల ఆరోగ్యం కోసం సర్కారు పెద్ద పీట వేస్తోంది. ఇప్పటికే ప్రజల ఆరోగ్యం కోసం ప్రభుత్వం ఎన్నో కార్యక్రమాలు చేపట్టింది. సోమవారం 146 కొత్త అంబులెన్స్‌లను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి తమ చేతుల మీదుగా ప్రారంభించనున్నారు. తాడేపల్లి క్యాంపు కార్యాలయం దగ్గర జెండా ఊపి సీఎం ప్రారంభించనున్నారు. నేడు ఉదయం 10 గంటలకు క్యాంపు కార్యాలయం దగ్గర కార్యక్రమం ప్రారంభం కానుంది. దీనికోసం అధికారులు ఇప్పటికే ఏర్పాటు చేశారు. కొత్త అంబులెన్స్‌ల కోసం ప్రభుత్వం రూ.34.79 కోట్లు ఖర్చు చేసింది. 108 సేవల

..మిగతా 2లో

ఇప్పుడు ట్రిపుల్ ఇంజిన్ సర్కార్..

అజిత్ చేరికపై సీఎం షిండే కామెంట్స్

ప్రభుత్వంలో అజిత్ పవార్ చేరికను స్వాగతిస్తున్నా

అజిత్ పవార్ చేరికతో మహారాష్ట్ర మరింత బలోపేతం

ప్రస్తుతం డబుల్ ఇంజిన్ సర్కారు ఉంది అజిత్ పవార్ చేరికతో అది ట్రిబుల్ ఇంజిన్ సర్కార్‌గా మారింది

మహారాష్ట్ర సీఎం ఏక్‌నాథ్ షిండే

వివరాలు.. 5లో

5

త్వరలో మహాకు కొత్త సీఎం

సంజయ్ రౌత్ వ్యాఖ్యలు

లోకేష్ పాదయాత్ర ఒక సర్కస్ కంపెనీ..

జగన్ మళ్లీ గెలుస్తారని చంద్రబాబుకు భయం పట్టుకుంది

డిప్రెషన్‌లో లోకేశ్ ఏదో మాట్లాడుతున్నారు

బాబు దత్తపుత్రుడిని నమ్ముకున్నారని లోకేశ్ ఆగ్రహం

చంద్రబాబు లోకేశ్‌ను లైట్ తీసుకున్నారు

మీడియా కోసమే వివాదాస్పద వ్యాఖ్యలు

మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి

నెల్లూరు, జూలై 2 (మనం న్యూస్): నారా లోకేష్ తన పాదయాత్రను ఒక సర్కస్ కంపెనీలా నిర్వహిస్తున్నాడని.. మీడియా కోసమే వివాదాస్పద వ్యాఖ్యలు చేస్తున్నాడని మంత్రి కాకాణి గోవర్ధన్ రెడ్డి తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. నెల్లూరు జిల్లాలో ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తన తండ్రి చంద్రబాబుపై ఉన్న కోపాన్ని వైసీపీ నాయకులపై లోకేష్ చూపిస్తున్నాడని వ్యాఖ్యానించారు. తాతని వెన్నుపోటు పొడిచినట్టే, తనకూ వెన్నుపోటు పొడుస్తాడేమోనని లోకేష్ భావిస్తున్నానడన్నారు. భవిష్యత్తు ఏంటో అర్థం కాక లోకేష్ అయోమయంలో ఉన్నాడన్నారు. లక్ష కోట్ల రాజధాని అని ప్రజలకు చెప్పి, మంగళగిరిలో లోకేశ్‌తో చంద్రబాబు పోటీ చేయించాడని.. అక్కడ ఆయన్ను ప్రజలు ఓడించారని దుయ్యబట్టారు. ఇప్పుడేదో రాష్ట్రమంతా తిరిగి ప్రచారం

..మిగతా 2లో

బర్డ్‌లో ప్రపంచస్థాయి వైద్య ప్రమాణాలు

ఎక్కువ మంది రోగులు వినియోగించుకోవాలి

భవిష్యత్తులో మరిన్ని జాతీయ సదస్సులు

టీటీడీ జేఈవో సదా భార్గవి

ముగిసిన ఆపరేటివ్ ఆర్థో ప్లాస్టీ జాతీయ సదస్సు

తిరుపతి, జూలై 2, (మనం న్యూస్): బర్డ్ ఆసుపత్రిలో ప్రపంచ స్థాయి వైద్య ప్రమాణాలు అమలవుతున్నాయని టీటీడీ జేఈవో శ్రీమతి సదా భార్గవి చెప్పారు. ఆర్థోపెడిక్స్ సంబంధిత సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోగులు ఇక్కడికి విచ్చేసి మెరుగైన చికిత్సలు పొందాలనిఆమె కోరారు. తిరుపతిలోని గ్రాండ్ రిడ్జ్ హోటల్‌లో బర్డ్ ఆధ్వర్యంలో మూడు రోజుల పాటు జరిగిన జాతీయ స్థాయి ఆర్థో ప్లాస్టీ సదస్సు ఆదివారం ముగిసింది. ముగింపు కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జేఈవో మాట్లాడుతూ మోకీలు మార్పిడి, తుంటి మార్పిడికి సంబంధించి బర్డ్ ఆసుపత్రిలో అత్యుత్తమ వైద్య సేవలు అందుతున్నాయన్నారు. ఎంపిక చేసిన 22 మంది పేద రోగులకు క్లిష్టమైన సర్జరీలు చేసేందుకు దేశవ్యాప్తంగా ప్రసిద్ధిగాంచిన వైద్యులను పిలిపించి లైవ్‌లో ఆపరేషన్లు చేశారన్నారు. దేశవ్యాప్తంగా దాదాపు 200 మంది యువ సర్జన్లు విచ్చేసి ఈ లైవ్ ఆపరేషన్లను చూసి సీనియర్ల

..మిగతా 2లో

రేపు చిత్తూరుకు సీఎం

రేణిగుంట ఎయిర్‌పోర్ట్‌లో ముందస్తు భద్రత ఏర్పాట్లపై ఎస్పీతో కలిసి కలెక్టర్ సమీక్ష

తిరుపతి, జూలై 2, (మనం న్యూస్): రాష్ట్ర ముఖ్యమంత్రి వర్యులు వైఎస్ జగన్మోహన్ రెడ్డి ఈనెల జూలై 4వ తేదీన చిత్తూరు జిల్లాలో పర్యటించనున్న నేపథ్యంలో అదే రోజు ఉదయం రేణిగుంట విమానాశ్రయానికి 09.15 గంటలకు చేరుకుని అక్కడి నుండి 09.25 గం.లకు హెలికాప్టర్లో చిత్తూరు జిల్లాకు బయల్దేరి వెళ్లి అక్కడ వివిధ అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్న అనంతరం తిరిగి మధ్యాహ్నం 02.05 గంటలకు రేణిగుంట విమానాశ్రయం చేరుకొని 02.15 గం.లకు గన్నవరం తిరుగు ప్రయాణం

..మిగతా 2లో

కవచ సమర్పణతో జ్యేష్ఠాభిషేకం

శ్రీగోవిందరాజ స్వామి వారికి శాస్త్రోక్తంగా ముగిసిన జ్యేష్ఠాభిషేకం

తిరుపతి (టీటీడీ), జూలై 2, (మనం న్యూస్): తిరుపతి శ్రీగోవిందరాజ స్వామివారి ఆలయంలో ఆదివారం స్వామివారికి కవచ సమర్పణతో జ్యేష్ఠాభిషేకం శాస్త్రోక్తంగా

..మిగతా 2లో

న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటాం

విద్యార్థి సోహిత్ తల్లిదండ్రులు

ఖాజీపేట, జూలై 2 (మనం న్యూస్): వైఎస్ఆర్ జిల్లా ఖాజీపేట మండలం కొత్తపేట సమీపంలోని బీరం శ్రీధర్‌రెడ్డి పాఠశాలకు చెందిన విద్యార్థి సోహిత్ అనుమానాస్పద స్థితిలో మృతి చెందిన ఘటనపై తల్లిదండ్రులు నాగరాజు, లలిత అనుమానాలు వ్యక్తం చేశారు. చనిపోయే ముందు రోజు రాత్రి సోహిత్ కొద్దిసేపు వసతిగృహంలో లేడని చెప్పారు. ''తెల్లవారాక కడుపునొప్పి అంటూ సోహిత్ ఫోన్ చేశాడు. నా కుమారుడిని ఎవరు, ఎందుకు కొట్టారో కారణం తెలియాలి. పులివెందులకు వస్తున్న సీఎంను కలిసి విన్నవిస్తాం. మాకు న్యాయం

..మిగతా 2లో



2 మెడికో ఆత్మహత్య

మంచిమాట

జరిగిన దాన్ని గురించి ఎప్పుడూ చింతించకు. ఎందుకంటే, మనకు జరిగే మంచి మనకు ఆనందాన్ని ఇస్తే జరిగిన చెడు అనుభవాన్ని ఇస్తుంది.

శుభోదయం

తెలుగు రాష్ట్రాల్లో.. భారీ వర్షాలు

అమరావతి/హైదరాబాద్, జూలై 2 (మనం న్యూస్): తెలుగు రాష్ట్రాల్లో భారీగా వర్షాలు కురుస్తున్నాయి.. కొన్ని ప్రాంతాల్లో గత కొద్దిరోజులుగా కురిసిన వర్షాలకు జనాలు ఇక్కట్లు పడుతున్నారు.. తాజాగా వాతావరణ శాఖ మరో హెచ్చరికను జారీ చేసింది. మరో రెండు, మూడు రోజులు తెలుగు రాష్ట్రాలను భారీ వర్షాలు ముంచేత్తనున్నాయి.. రాబోయే మూడ్రోజుల్లో అంటే జూలై 3వ తేది సోమవారం నుంచి 5వ తేది వరకు రాష్ట్రంలోని పలు ప్రాంతాల్లో భారీ వర్షాలు, కొన్ని ప్రాంతాల్లో ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని హెచ్చరికలు జారీ చేసింది.. రాష్ట్రంలోకి రుతుపవనాలు ప్రవేశించిన ప్పటికి ఆంధ్రా, తెలంగాణలో ఇప్పటికి చాలా చోట్ల చినుక జాడ లేదు. మరికొన్ని ప్రాంతాల్లో ఇంకా వేసవి తాలుక ఎండలతో జనం మాడిపోతున్నారు. ఆంధ్రప్రదేశ్‌లోని కోస్తాంధ్ర, రాయలసీమ ప్రాంతాల్లో అక్కడక్కడ భారీ వర్షాలు పడతాయని వాతావరణశాఖ వెల్లడించింది. అలాగే మిగిలిన ప్రాంతాల్లో తేలిక పాటి నుంచి మోస్తరు వర్షాలు కురుస్తాయని తెలిపింది.. ఇది ఇలా ఉండగా.. దేశంలోని చాలా రాష్ట్రాల్లో నైరుతి రుతుపవనాలు మరింత విస్తరిస్తున్నాయని.. అదే సమయంలో వాయువ్య ఉత్తర ప్రదేశ్ పరిసరాల్లో ఉపరితల ఆవర్తనం కొనసాగుతోందని వాతావరణ శాఖ అధికారులు తెలిపారు. హైదరాబాద్‌లో వర్షాలు సాయంత్రం లేదా రాత్రి భారీగా కురుస్తాయని, ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అధికారులు సూచిస్తున్నారు. ఉత్తర కోస్తా, యానాంలో తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశం ఉంది. అటు భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో గాలులు వీస్తాయి.. భారీ వర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశం ఉంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశముంది. బలమైన గాలులు గంటకు 30 నుంచి 40 కిలో మీటర్ల వేగంతో ఒకటి లేదా రెండు చోట్ల వీచే అవకాశం ఉంది..అలాగే బంగాళాఖాతంలో ఉపరితల ఆవర్తనం ఏర్పడింది. ఈ ఉపరితల ఆవర్తనం బలపడి రానున్న రోజుల్లో అల్పపీడనంగా మారనుంది. జూలై 4 మధ్యాహ్నం నుంచి జూలై 7 ఉదయం మధ్యలో ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రంలో అల్పపీడనం వర్షాలు ఉంటాయి.. ఇక ఏపీలో కూడా భారీగా వర్షాలు కురవనున్నాయి.. ప్రజలు జాగ్రత్తగా ఉండాలని అధికారులు వెల్లడించారు.

వివేకా హత్య కేసులో కీలక పరిణామం..

హైదరాబాద్, జూలై 2 (మనం న్యూస్): మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్యకేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఆర్థిక స్థోమత లేనందున న్యాయసహాయం కల్పించాలంటూ దస్తగిరి సుప్రీంకోర్టును ఆశ్రయించారు. ఈ మేరకు సుప్రీంకోర్టు లీగల్‌సెల్ సర్వీసెస్ కమిటీకి విజ్ఞాపన పంపారు. వివేకా హత్య కేసులో తనను బాధితుడిగా పరిగణించాలంటూ ఆయన వ్యక్తిగత సహాయకుడు కృష్ణారెడ్డి సుప్రీంకోర్టులో పిటిషన్ వేశారు. వివేకా హత్యపై తొలుత ఫిర్యాదు చేసింది తానే కనుక బాధితుడిగా చూడాలని కోరారు. ఈ పిటిషన్‌పై సుప్రీంకోర్టు విచారణ చేపట్టింది. అయితే.. పీఏ కృష్ణారెడ్డి అభ్యర్థనపై వివేకా కుమార్తె సునీత వ్యతిరేకించారు. అదే సమయంలో దర్యాప్తు సంస్థ సీబీఐకి, అప్రూవర్‌గా మారిన దస్తగిరికి సుప్రీంకోర్టు నోటీసులు జారీ చేసింది. సుప్రీంకోర్టు నోటీసులపై స్పందించిన దస్తగిరి.. వివేకా హత్యకేసులో తనకు న్యాయసహాయం అందించాలని కోరాడు. సుప్రీంకోర్టులో న్యాయవాదిని పెట్టుకునేంత ఆర్థిక స్థోమత లేనందున న్యాయసహాయం కల్పించాలని విజ్ఞప్తి చేశాడు. మరో వైపు దస్తగిరి అప్రూవర్‌గా మారటాన్ని వివేకా హత్యకేసులో నిందితుడు శివశంకర్‌రెడ్డి సుప్రీంకోర్టులో సవాల్ చేశారు. దీనిపై విచారణ జరిపిన జస్టిస్ ఎం.ఆర్.షా ధర్మాసనం. ఈ పిటిషన్‌ను డిస్మిస్ చేసింది. నిందితులకు ఇలాంటివి కోరే హక్కు లేదని స్పష్టం చేసింది.

ఇప్పుడు ఎన్నికలొస్తే.. వైసీపీదే ఘనవిజయం

అమరావతి, జూలై 2 (మనం న్యూస్): 2024 ఎన్నికలు మరి కొన్ని నెలల్లోనే రాబోతున్నాయి. ఏపీలో పొలిటికల్ హీట్ తారాస్థాయికి చేరుకుంది. వైసీపీ, టీడీపీ, జనసేన పార్టీలు ఇప్పటి నుంచే ప్రచార కార్యక్రమాలు మొదలుపెట్టాయి. దీంతో.. ఈసారి ఎన్నికల్లో ఎవరు గెలుస్తారు? ఎవరిది పైచేయి కాబోతోంది? ఎవరు అధికారంలోకి వస్తారు? అనే చర్చలు ఊపందుకున్నాయి. ఈ నేపథ్యంలోనే టైమ్స్ నౌ నవభారత్ తాజాగా ఓ సంచలన రిపోర్ట్‌ని వెల్లడించింది. 'జన్ గన్ కా మన్' పేరుతో ఓ సర్వే నిర్వహించిన ఈ సంస్థ.. ఇప్పటికిప్పుడు ఏపీలో ఎన్నికలు జరిగితే, వైసీపీ ఘనవిజయం సాధిస్తుందని ప్రకటించింది. ఏపీలో ఉన్న 25 లోక్సభ నియోజకవర్గాల్లో ఎన్నికలు జరిగితే.. 25కి 24 లేదా 25 వస్తాయని ఆ సర్వేలో తెలిపింది. అంతేకాదు.. దేశంలోనే వైసీపీ అతిపెద్ద మూడో పార్టీగా అవతరించే అవకాశం కూడా ఉందని పేర్కొంది. ఇక ప్రతిపక్షంలో ఉన్న తెలుగు దేశం పార్టీకి మాత్రం.. సున్నా నుంచి ఒక స్థానం మాత్రమే వచ్చే అవకాశం ఉందని టైమ్స్ నౌ నవభారత్ తన నివేదికలో తెలిపింది. అంతకుమించి ఆ పార్టీ ఎక్కువ స్థానాలు వచ్చే అవకాశమే లేదని తేల్చి చెప్పింది. ఇక జనసేన, బీజేపీ, కాంగ్రెస్ పార్టీలకైతే.. ఒక్క సీటు కూడా రాదని సర్వే అంచనా వేసింది. ఓటు శాతం చూసుకుంటే.. వైసీపీకి 51 శాతానికి పైగా ఓట్లు రావొచ్చని, టీడీపీకి 35-36 శాతం ఓట్లు వచ్చే అవకాశం ఉందని పేర్కొంది. మిగతా పార్టీలకు అంతంత మాత్రమే ఓట్లు నమోదయ్యే ఆస్కారం ఉందని ఆ సర్వే చెప్పుకొచ్చింది. ఇచ్చిన హామీలన్ని నెరవేర్చడం, మేనిఫెస్టోకి కట్టుబడి ఉండటం వల్ల వైసీపీ ప్రభుత్వం పట్ల ప్రజలు పూర్తి సంతృప్తిగా ఉన్నారని చెబుతోంది. అందుకే.. వచ్చే ఎన్నికల్లోనూ వైసీపీ భారీ విజయాన్ని సొంతం చేసుకోబోతోందని అంచనా వేసింది. కాగా..2019 ఎన్నికల్లోనూ వైసీపీ అఖండ విజయం సాధించిన విషయం తెలిసిందే. 22లోక్సభ ఎంపీలు, 151మంది ఎమ్మెల్యేలను వైసీపీ గెలుచుకుంది.

ప్రజల ఆరోగ్యానికి పెద్దపీట

(మొదటిపేజీ తరువాయి)

కోసం ఏటా ప్రభుత్వం వెచ్చిస్తున్న వ్యయం రూ.188.56 కోట్లుగా ఉంది. రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా భావిస్తోన్న మరో ప్రాజెక్టు.. 108, 104 అంబులెన్సులు. అత్యున్నత ప్రమాణాలు, అత్యాధునిక సౌకర్యాలతో 108, 104 సర్వీసులను తీర్చిదిద్దారు. మారుతున్న కాలానికి, అందుబాటులో ఉన్న ఆధునిక వైద్య ప్రమాణాలకు అనుగుణంగా వాటిని అందుబాటులోకి తీసుకొచ్చారు. 2020 జులైలో ఒకేసారి 1088 అంబులెన్సు వైఎస్ జగన్ ప్రారంభించిన విషయం తెలిసిందే. విజయవాడలోని బెంజ్ సర్కిల్ వేదికగా జరిగిన కార్యక్రమంలో వాటిని జెండా ఊపి ప్రారంభించారు. ఆ వెంటనే అవి నిర్దేశిత పట్టణాలు, గ్రామాలకు తరలి వెళ్లాయి. దీనితో అత్యవసర వైద్య సేవల్లో విప్లవాత్మక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టినట్టయింది. ఇప్పుడు తాజాగా మరిన్ని 108 అంబులెన్సులు అందుబాటులోకి రానున్నాయి. వైద్య సదుపాయాలు పెద్దగా అందుబాటులో లేని గ్రామాలను లక్ష్యంగా పెట్టుకుని ఈ అంబులెన్‌లను తీర్చిదిద్దింది ప్రభుత్వం. రాష్ట్రంలోని ప్రతి మండలంలోనూ 108, 104 అంబులెన్స్ వాహనాన్ని ప్రభుత్వం అందుబాటులోకి తీసుకొచ్చింది. పట్టణాల్లో 15 నిమిషాలు, గ్రామీణ ప్రాంతాల్లో 20 నిమిషాల్లో, ఏజెన్సీ ప్రాంతాల్లో అరగంట వ్యవధిలో సంఘటనా స్థలానికి చేరుకునేలా ఏర్పాట్లను చేసింది. గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించే సమయంలోనే అంబులెన్సో ప్రాథమిక చికిత్సను అందిస్తారు. దీనికి అవసరమైన సదుపాయాలన్నింటినీ ఇందులో కల్పించారు. వెంటిలేటర్లు, ఇన్‌ఫ్యూజన్, సిరంజి పంప్స్ వంటి పరికరాలను అమర్చారు. ఇదివరకు ఈ సౌకర్యం అంబులెన్స్‌లు ఉండేది కాదు. బేసిక్ లైఫ్ సపోర్టు (బీఎల్ఎస్), అడ్వాన్స్ లైఫ్ సపోర్టు (ఏఎల్ఎస్) వ్యవస్థ ఇందులో ఉంది. చిన్నారుల కోసం ప్రత్యేకంగా మరో 26 అంబులెన్సులను అందుబాటులోకి తీసుకొచ్చారు అప్పట్లో. బీఎల్ఎస్ అంబులెన్సులలో స్పైన్ బోర్డు, స్క్రూప్ స్ట్రెచర్, వీల్ చైర్, బ్యాగ్ మస్క్, మల్టీ పారా మానిటర్ వంటి సదుపాయాలు ఉంటాయి. ఏఎల్ఎస్ అంబులెన్సుల్లో రోగిని ఆసుపత్రికి తరలించే సమయంలో కూడా వైద్య సేవలందించేలా అత్యాధునిక వెంటిలేటర్లు ఏర్పాటు చేశారు. నియోనాటల్ అంబులెన్సులలో ఇన్క్యుబేటర్లు, వెంటిలేటర్లను అమర్చారు. గ్రామాల్లో సేవలను అందించడానికి ఉద్దేశించిన 104 అంబులెన్సులను మొబైల్ మెడికల్ యూనిట్గా తీర్చిదిద్దారు. రోగులకు అప్పటికప్పుడు అవసరమైన వైద్య పరీక్షలు చేసే సదుపాయాలు కూడా ఎంఎంయూలలో ఏర్పాటు చేశారు. మందులను ఉచితంగా అందజేస్తారు. ప్రతి అంబులెన్సో ఆటోమేటిక్ వెహికిల్ లొకేషన్ టాండ్, జీపీఎస్‌తో అనుసంధానించి ఉంటాయి.

వారికి ఆ అర్హత లేదు : విడదల రజిని

ఇదిలా ఉండగా.. ఆరోగ్యశ్రీపై మాట్లాడే అర్హత చంద్రబాబు, లోకేష్‌కు లేదని రాష్ట్ర వైద్య, ఆరోగ్య శాఖ మంత్రి విడదల రజిని మండిపడ్డారు. ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ.. ఎవరి హయాంలో ఆరోగ్యశ్రీ ఎలా అమలైందో చర్చకు సిద్ధమా? దమ్ముంటే ఆరోగ్యశ్రీపై చంద్రబాబు, లోకేష్ చర్చకు రావాలని సవాల్ విసిరారు. 'గత ప్రభుత్వంలో ఆరోగ్యశ్రీని అనారోగ్యశ్రీగా మార్చారు. ఆరోగ్యశ్రీని వెంటిలేట్పై ఉంచారు. ఆరోగ్యశ్రీ పథకాన్ని తీసుకొచ్చిన వారి పేరైనా లోకేష్ చెప్పగలరా?. 3257 ప్రొసీజర్స్‌ను ఆరోగ్యశ్రీలో చేర్చిన ఘనత సీఎం జగన్ది'' అని మంత్రి విడదల రజిని పేర్కొన్నారు. ''గత ప్రభుత్వంలో ఏడాదికి వెయ్యి కోట్లు ఖర్చు పెట్టలేదు. మా హయాంలో ఈ ఒక్క ఏడాదిలోనే 3,400 కోట్లు ఖర్చుపెట్టాం. నాలుగేళ్లలో 10,100 కోట్లు ఖర్చుపెట్టాం. వార్షికాదాయం 5 లక్షలు ఉన్న వారికి కూడా ఆరోగ్యశ్రీ అమలు చేస్తున్నాం. మా హయాంలో 2275 ఆసుపత్రుల్లో ఆరోగ్యశ్రీ కింద చికిత్స అందుతుంది'' అని మంత్రి విడదల రజిని పేర్కొన్నారు.

లోకేష్ పాదయాత్ర ఒక సర్కస్ కంపెనీ..

(మొదటిపేజీ తరువాయి)

చేస్తానని పాదయాత్ర చేస్తున్నాడంటూ ఎద్దేవా చేశారు. అవగాహన లేకుండా ఎవరో రాసిచ్చిన పాయింట్లను మాత్రమే లోకేష్ చదువుతున్నాడని విమర్శించారు. లోకేష్ పాదయాత్ర చేస్తున్నప్పుడే.. అతనితో సంబంధం లేకుండా చంద్రబాబు మేనిఫెస్టో విడుదల చేశారని కాకాణి పేర్కొన్నారు. రాత్రి తీసుకున్నది దిగకపోవడంతో.. లోకేష్ ఇష్టానుసారం మాట్లాడుతున్నాడంటూ మండిపడ్డారు. ఇలాంటి వ్యక్తి రాష్ట్రమంతా తిరిగి, టీడీపీని సమీకృతం చేసి, గెలిపిస్తానని కబుర్లు చెబుతున్నాడని వ్యంగ్యాస్త్రాలు సంధించారు. తాను ముఖ్యమంత్రి మనవడిని, ముఖ్యమంత్రి కొడుకుని అని లోకేష్ చెప్పుకుంటున్నాడే తప్పే.. సొంత సత్తా ఏమీ లేదని ఎద్దేవా చేశారు. 2014 -19 మధ్య చంద్రబాబు జనరంజక పాలన అందించి ఉంటే.. ప్రజలు ఆయన్ను ఎందుకు తిరస్కరిస్తారని ప్రశ్నించారు. తనపై ఆరోపణలు చేశారన్న ఆయన.. మీరు అధికారంలో ఉన్నప్పుడు ఆ ఆరోపణల్ని ఎందుకు రుజువు చేయలేదని నిలదీశారు. అనుకూల మీడియాను అడ్డం పెట్టుకుని, అధికారంలోకి వస్తామని భ్రమలు కల్పిస్తున్నారని విమర్శించారు. ముత్తుకూరులో జరిగిన సమావేశానికి.. ఇతర నియోజకవర్గాల నుంచి ప్రజలను తరలించారని అభిప్రాయపడ్డారు. సోమిరెడ్డి వ్యవసాయ శాఖ మంత్రిగా ఉన్నప్పుడే పసుపు కుంభకోణం జరిగిందని.. అప్పుడు రైతులు చాలా ఇబ్బందులు పడ్డారని మంత్రి కాకాణి ఆరోపించారు. నీరు, చెట్టు, రైతు రథం పేరుతో పలు అక్రమాలకు పాల్పడ్డారన్నారు. నాన్ ఫిషర్మెన్ ప్యాకేజీని పోర్ట్ వాళ్ళ నుంచి ఇప్పిస్తానని చెబుతున్నారని.. ఎవరిస్తారో కూడా తెలియకుండా మాట్లాడుతున్నారని వ్యాఖ్యానించారు. ఈ ప్రభుత్వంలో రైతులకు ఇచ్చిన సాయంపై చర్చకు సిద్ధమని సవాల్ విసిరారు.

సర్వేపల్లిలో జరిగిన అభివృద్ధిని చూడకుండా.. లోకేష్ ఒక్క రోజులోనే పారిపోయాడన్నారు. పాదయాత్ర ఒక ఈవెంట్ మాదిరిగా ఉందే తప్ప.. స్వచ్ఛందంగా ప్రజలు పాల్గొనడం లేదన్నారు. మత్స్యకారులు ప్రశ్నిస్తారని భయపడి, వారి సమావేశాన్ని రద్దు చేశారన్నారు. చిన్న సందులో సమావేశం పెట్టి.. ప్రజలు భారీగా వచ్చారని చెప్పేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. పాదయాత్ర లక్ష్యం.. వైసీపీ నేతల్ని తిట్టించడమేనన్నారు. పాదయాత్ర వల్ల కాళ్ల నొప్పులు, భోజనాల ఖర్చు తప్ప ఉపయోగమేమీ లేదన్నారు.

ఈ నెల 12న క్యాబినెట్ సమావేశం

అమరావతి, జూలై 2 (మనం న్యూస్): ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జూలై నెలలో క్యాబినెట్ సమావేశానికి పిలుపునచ్చింది. ఈ నెల 12న వెలగపూడి సచివాలయంలోని మొదటి బ్లాకులో జరిగే ఈ క్యాబినెట్ సమావేశంలో సీఎం జగన్ పలు విషయాలపై మంత్రులతో చర్చించనున్నారు. ముఖ్యమంత్రి జగన్ నేతృత్వంలో జరిగే ఈ సమావేశంలో వచ్చే ఆగస్టులో అమలు చేయాల్సిన సంక్షేమ పథకాలు, మారుతున్న రాష్ట్ర రాజకీయ పరిస్థితులపై క్యాబినెట్ మంత్రులతో ఆయన చర్చించే అవకాశం ఉంది.

న్యాయం జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటాం

(మొదటిపేజీ తరువాయి)

జరగకపోతే ఆత్మహత్య చేసుకుంటాం' అని వారు హెచ్చరించారు. పాఠశాల సిబ్బంది కొట్టడం వల్లే తమ బిడ్డ చనిపోయాడని తల్లిదండ్రులు, కుటుంబసభ్యులు, బంధువులు, విద్యార్థి సంఘాలతో కలిసి ఆందోళనకు దిగిన విషయం తెలిసిందే. ఘటనపై యాజమాన్యం స్పందించకపోవడంతో రాళ్లు, కర్రలతో పాఠశాల కిటికీలు అద్దాలు పగలగొట్టారు. ఫీజుల రూపంలో లక్షల రూపాయలిచ్చి తమ కుమారుడిని పోగొట్టుకున్నా మంటూ విద్యార్థి తల్లి లలిత కన్నీరుమున్నీరయ్యారు. బీరం పాఠశాల గుర్తింపు రద్దుపై మాటమార్చిన విచారణ కమిటీ. పాఠశాల యాజమాన్యం స్పందించకపోవడంతో అనుమతి రద్దు చేశామన్న విచారణ కమిటీ. తుది నివేదిక వచ్చిన తర్వాతే చర్యలు ఉంటాయన్న కమిటీ. విద్యార్థుల తల్లిదండ్రులు పాఠశాల రద్దు వద్దన్నారు. పోస్టుమార్టం నివేదిక ఆధారంగా విచారిస్తాం. ప్రిన్సిపల్ సహా సిబ్బందిని విచారిస్తామని తెలిపిన కమిటీ. ఆదివారం ఖాజీపేట మండలంలో ఆరో తరగతి విద్యార్థి మృతి. టీచర్లు కొట్టడం వల్లే విద్యార్థి చనిపోయాడని కుటుంబ సభ్యుల ఆరోపణ.

రేపు చిత్తూరుకు సీఎం

(మొదటిపేజీ తరువాయి)

కానున్నారని వారి భద్రత దృష్ట్యాలో భాగంగా సంబంధిత అధికారులు తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, జెసి డికె.బాలాజీ, ఎస్పీ పరమేశ్వర రెడ్డితో కలిసి సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ వైద్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల ఏర్పాటు, అంబులన్స్, సేఫ్ రూమ్, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీ చర్యలు, ఫుడ్ సేఫ్టీ తదితర శాఖలు తీసుకోవాల్సిన చర్యలపై పలు సూచనలు చేశారు. ఎస్పి మాట్లాడుతూ బందోబస్తు పటిష్టంగా ఉండాలని పోలీసులకు సూచనలు చేశారు.ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీకాళహస్తి రామారావు, ఏర్పోర్ట్ సిఎస్ఓ రాజశేఖర్ రెడ్డి, డిప్యూటీ కమాండెంట్ కున్వర్ బహదూర్, ఏఎస్పీలు కులశేఖర్, విమల కుమారి, జిల్లా ఫైర్ అధికారి రమణయ్య, డిఎస్పీలు భవ్యశ్రీ, యశ్వంత్, రవీంద్ర రెడ్డి, రుయా ఆస్పత్రి సూపర్డెంట్ రవి ప్రభు, స్విమ్స్ హాస్పిటల్ సీఎంఓ శివశంకర్, జిల్లా ఆర్ అండ్ బి అధికారి సుధాకర్ రెడ్డి ఇన్స్పెక్టర్ రెడ్డప్ప రెడ్డి, రేణిగుంట తహసిల్దార్ ఉదయ సంతోష్, తదితరులు పాల్గొన్నారు.

కవచ సమర్పణతో జ్యేష్ఠాభిషేకం

(మొదటిపేజీ తరువాయి)

ముగిసింది. ఉదయం సుప్రభాతంతో స్వామివారిని మేల్కొలిపి భక్తులకు దర్శనం కల్పించారు. అనంతరం కవచాలను ఊరేగింపు నిర్వహించారు. ఆ తరువాత శతకలశ స్నపనం, మహాశాంతి హోమం చేపట్టారు.అనంతరం మధ్యాహ్నంశ్రీదేవి, భూదేవి సమేత శ్రీ గోవిందరాజ స్వామివారి ఉత్సవర్లను కల్యాణమండపంలోకి వేంచేపు చేసి స్నపన తిరుమంజనం నిర్వహించారు. ఇందులో పాలు, పెరుగు, తేనె, కొబ్బరినీళ్లు, పసుపు, చందనంతో విశేషంగా అభిషేకం చేశారు. కవచ ప్రతిష్ట, అక్షతారోహణం నిర్వహించి బ్రహ్మఘోష వినిపించారు. ఆస్థానం నిర్వహించిన తరువాత స్వామి, అమ్మవార్లకు కవచ సమర్పణ చేశారు. సాయంత్రం ఉభయనాంచారులతో కలసి స్వామివారు ఆలయ ప్రధాన వీధుల్లో భక్తులకు దర్శనమివ్వనున్నారు.ఈ కార్యక్రమంలో పెద్దజీయర్ స్వామి, చిన్నజీయర్ స్వామి, ఆలయ డెప్యూటీ ఈవో శ్రీమతి శాంతి, ప్రధానార్చకులు శ్రీనివాస దీక్షితులు, వైఖానస ఆగమసలహాదారు మోహనరంగాచార్యులు, ఏఈవో రవికుమార్ రెడ్డి, సూపరింటెండెంట్లు నారాయణ, మోహన్ రావు, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రాధాకృష్ణ,ధనంజయులు పాల్గొన్నారు.

బర్డ్‌లో ప్రపంచస్థాయి వైద్యప్రమాణాలు

(మొదటిపేజీ తరువాయి)

వద్ద నుంచి తమ సందేహాలను నివృత్తి చేసుకున్నారని వివరించారు. మూడు రోజుల్లో 22 క్లిష్టమైన ఆపరేషన్లు నిర్వహించడం గొప్ప విషయమన్నారు. చివరి రోజు 14 ఏళ్ల బాలికకు మోకీలు మార్పిడి శస్త్రచికిత్సను విజయవంతంగా నిర్వహించిన డాక్టర్లను అభినందించారు. ఈ సదస్సును చక్కగా నిర్వహించిన బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి, డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్ బృందాన్ని జేఈవో అభినందించారు. ఆర్థోపెడిక్స్‌లోని వివిధ విభాగాలకు సంబంధించి భవిష్యత్తులో మరిన్ని జాతీయ సదస్సులు నిర్వహించాలని కోరారు. ఇంత చక్కటి సదస్సును నిర్వహించేందుకు ఆమోదం తెలిపిన టీటీడీ చైర్మన్ వైవి.సుబ్బారెడ్డికి, ఈవో ఏవి.ధర్మారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేశారు. బర్డ్ ప్రత్యేకాధికారి డాక్టర్ రాచపల్లి రెడ్డెప్ప రెడ్డి మాట్లాడుతూ దేశంలోని వివిధ ప్రాంతాల నుండి అనేక మంది వైద్య నిపుణులు బర్డ్‌కు వచ్చి పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేస్తున్నారని తెలిపారు. సదస్సులో పాల్గొన్న సర్జన్లు కూడా బర్డ్‌లో పేదలకు ఉచితంగా ఆపరేషన్లు చేయడానికి ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. ఇలా ఉచిత సేవ చేయడానికి ముందుకొచ్చే డాక్టర్లకు వసతి, రవాణా, భోజనం, తిరుమల స్వామివారి దర్శనం ఉచితంగా కల్పిస్తామని చెప్పారు. హిప్ రీప్లేస్ మెంట్ నిపుణులు, హైదరాబాద్ మెడికవర్ ఆసుపత్రిహెచ్ఓడి డాక్టర్ కృష్ణ కిరణ్ మాట్లాడుతూ ఈ సదస్సులో యువ వైద్యులకు సందేహాలను నివృత్తి చేయడం సంతోషకరమన్నారు. ఈ సదస్సులో పాల్గొనే అవకాశం కల్పించినందుకు బర్డ్ ఆసుపత్రి యాజమాన్యానికి కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఇండియన్ ఆర్థో ప్లాస్టీ అసోసియేషన్ కార్యదర్శి డాక్టర్ రాజ్ కుమార్ నటేషన్, ఏపీ ఆర్థోపెడిక్ సొసైటీ అధ్యక్షుడు డాక్టర్ సునందకుమార్ రెడ్డి, మెడికల్ కౌన్సిల్ అబ్జర్వర్ డాక్టర్ సుబ్బారెడ్డి, బర్డ్ వైద్యులు డాక్టర్ ప్రదీప్, డాక్టర్ వేణుగోపాల్, డాక్టర్ దీపక్, మెరిల్ సంస్థ ప్రతినిధి డాక్టర్ వివేక్ తదితరులు పాల్గొన్నారు.

దేశ ప్రజల మధ్య విభజన రేఖ గీయడానికి..

యూసీసీ తీసుకొస్తున్నారు

అమరావతి, జూలై 2 (మనం న్యూస్): మరోసారి దేశ ప్రజల మధ్య విభజన రేఖ గీసేందుకు 'యూనిఫామ్ సివిల్ కోడ్' తీసుకురావాలని చూస్తున్నారని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ పేర్కొన్నారు. ఈసారి పార్లమెంట్ సమావేశాల్లో యూసీసీనే ప్రధాన అజెండా అని తెలిపారు. మూడోసారి బీజేపీ అధికారంలోకి వస్తే.. భారతదేశాన్ని పూర్తిగా హిందూ దేశంగా చేస్తారని అభిప్రాయపడ్డారు. కర్ణాటక ఎన్నికల్లో కూడా మతాన్ని ఎన్నికల అస్త్రంగా చేసుకొని ముందుకెళ్లారని గుర్తు చేశారు. చేసిందేమీ లేక, చెప్పుకోవడానికి ఏమీ లేక.. మత రాజకీయాలను ప్రేరేపిస్తున్నారని ఆరోపించారు. నిరుద్యోగ, రైతుల సమస్యలు అలానే ఉన్నాయని.. రైతులు ఎక్కడా సంతోషంగా లేరని ఆవేదన వ్యక్తం చేశారు. ఉమ్మడి పౌర స్మృతితో మరోసారి అధికారంలోకి రావడానికి బీజేపీ ప్రయత్నం చేస్తోందని చెప్పారు. జాతీయ స్థాయిలో దీనిపై చర్చించి, దేశవ్యాప్తంగా ప్రచార కార్యక్రమం చేపడతామని అన్నారు. ఇక ఆంధ్ర రాష్ట్రంలో ప్రజలతో ఎన్నుకోబడిన సర్పంచులను గృహ నిర్బంధం చేస్తున్నారని రామకృష్ణ ఆరోపణలు చేశారు. పంచాయితీల డబ్బులు ఇవ్వకుండా ఇతర అవసరాలకు మళ్లిస్తున్నారని పేర్కొన్నారు. సర్పంచులు అభివృద్ధి పనులు చేయాలంటే.. వారికి నిధులివ్వడం లేదన్నారు. వైసీపీ నాయకుడే సర్పంచ్ సంఘానికి నాయకుడు అని.. సమస్యలు చెప్పుకోవడానికి ఆయనకే అవకాశం ఇవ్వడం లేదన్నారు. రాజ్యాంగబద్ధంగా స్థానిక సంస్థలకు వచ్చిన అధికారాలను నిర్బంధిస్తున్నారని.. ఇది రాజ్యాంగ వ్యతిరేకమని మండిపడ్డారు. ఛలో పంచాయితీ కార్యక్రమానికి సీపీఐ పూర్తి మద్దతు తెలుపుతుందన్నారు. అమ్మఒడికి డబ్బులు వేశామని చెప్తున్నారని.. కానీ నేటికీ డబ్బులు జమ కాలేదని వ్యాఖ్యానించారు. డబ్బులు పడనప్పుడు బటన్ నొక్కడమెందుకు? ఆర్భాటానికా? అని ప్రశ్నించారు. స్మార్ట్ మీటర్ల పేరుతో రాష్ట్ర ప్రజలపై మరో భారం వేస్తున్నారని రామకృష్ణ విరుచుకుపడ్డారు. కమిషన్ కోసం కక్కుర్తి పడి, అత్యధిక ధరకు అదాని కంపెనీకి స్మార్ట్ మీటర్ కాంట్రాక్ట్ అప్పగిస్తున్నారని ఆరోపించారు. స్మార్ట్ మీటర్ కావాలని ఎవరైనా ఆడిగారా? అని నిలదీశారు. ప్రజలపై వేల కోట్ల భారం వేయడానికి స్మార్ట్ మీటర్లు తీసుకొస్తున్నారన్నారు. 4వ తేదీ దేశంపై వామపక్ష పార్టీల సమావేశం నిర్వహించి.. భవిష్యత్ కార్యాచరణ చేపడతామని వివరించారు.

మెడికో ఆత్మహత్య

- పెళ్లైన రెండు నెలలకే వైద్య విద్యార్థిని ఆత్మహత్య

కోవూరు: నెల్లూరులోని చైతన్య(23) అనే యువతి నారాయణ మెడికల్ కాలేజీ హాస్టల్లో ఉంటూ వైద్య విద్యని అభ్యసిస్తోంది. రెండు నెలల క్రితమే ఆమెకు వివాహం అయ్యింది. మొదట్లో అంతా సజావుగానే సాగింది కానీ.. ఇంతలోనే ఆ యువతి కాలేజీ హాస్టల్లో బలవన్మరణానికి పాల్పడింది. ఆదివారం ఉదయం కళాశాల హాస్టల్ గదిలో సూసైడ్ చేసుకుంది. సమాచారం అందుకున్న పోలీసులు.. వెంటనే రంగంలోకి దిగారు. హాస్టల్‌కు చేరుకొని, ఆమె మృతదేహాన్ని అదుపులోకి తీసుకొని, పోస్టుమార్టం నిమిత్తం ఆసుపత్రికి తరలించారు. అలాగే.. చైతన్య ఉన్న హాస్టల్ గదిని సైతం క్షుణ్ణంగా పరిశీలించారు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. ప్రాథమిక విచారణలో భాగంగా.. కుటుంబ కలహాల కారణంగానే చైతన్య ఆత్మహత్యకు పాల్పడిందని పోలీసులు భావిస్తున్నారు. అయితే.. సరైన కారణాలు ఇంకా తెలియాల్సి ఉంది. పెళ్లైన రెండు నెలలకే చైతన్య సూసైట్ చేసుకోవడంతో.. కచ్చితంగా బలమైన కారణం ఉండనే ఉంటుందని పోలీసులు అనుకుంటున్నారు. ఈ ఘటనపై కేసు నమో

దేశంలో హెల్త్ యూనివర్సిటీలను కాపాడుకోవాలి

- వైద్యులపై దాడులను అరికట్టాలి
- ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ ఆర్ వి అశోకన్
- డాక్టర్లు ప్రజల పాలిట దైవ స్వరూపాలు
- డాక్టర్స్ డే సెలబ్రేషన్స్ లో పలువురు డాక్టర్ల మనోగతం

తిరుపతి హెల్త్, జూలై 2, మనం న్యూస్ : జాతీయస్థాయిలో ఉన్న హెల్త్ యూనివర్సిటీలను కాపాడుకోవాల్సిన అవశ్యకత ఎంతైనా ఉందని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ జాతీయ అధ్యక్షులుగా ఎన్నికైన డాక్టర్ ఆర్.వి అశోకన్ తెలిపారు.నేడు దేశంలో వైద్యరంగంలో వస్తున్న కొన్ని మార్పులపై ప్రజల్లో అవగాహన కల్పించి తక్కువ సమయంలో ఎక్కువ వైద్యాన్ని ప్రజలకు అందించే రీతిలో డాక్టర్లందరూ స్ఫూర్తిదాయకంగా నిలవాలని ఆయన కోరారు.ఆదివారం కపిలతీర్థం సమీపంలోని ఓ ప్రముఖ హోటల్‌లో డాక్టర్స్ డేని పురస్కరించుకొని ఇండియన్ మెడికల్ అసోసియేషన్ తిరుపతి శాఖ,తిరుపతి ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ సంయుక్త ఆధ్వర్యంలో వివిధ ప్రాంతాల నుంచి విచ్చేసిన ప్రముఖ డాక్టర్లుతో ఇంట్రాక్టివ్ సెషన్ ఆఫ్ ఇంటిగ్రేటెడ్ మెడిసిన్ పై చర్చా కార్యక్రమంలో నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ఆర్.వి అశోకన్ మాట్లాడుతూ దేశంలో వైద్య విద్యను అభ్యసించిన వారందరికీ ప్రభుత్వ ఉద్యోగాలు కల్పిస్తే ప్రజలందరికీ మెరుగైన వైద్య సేవలు అందించేందుకు వీలవుతుందని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో జాతీయ విద్యా విధానంలో హెల్త్ యూనివర్సిటీలను నిర్మూలన చేసేందుకు ఓ ప్రయత్నం జరుగుతోందని దీన్ని తాము వ్యతిరేకిస్తున్నామన్నారు. అదేవిధంగా కిచిడి వైద్య విధా నానికి,అలోపతి, ఆయుర్వేద వైద్య విధానాలు ఆయుష్ ఆధ్వర్యంలో వేరువేరుగా నిర్వహించాలని సూచించారు.ముఖ్యంగా వైద్యుల పట్ల కొందరు వ్యతిరేక ప్రచారాలు చేస్తున్నారని వైద్యులు భగవంతుని స్వరూపాలుగా ప్రతి ఒక్కరు భావించాలని ఆయన సూచించారు.ఈ సందర్భంగా డాక్టర్ దగ్గుమాటి శ్రీహరి రావు మాట్లాడుతూ శ్రీవారి పాదాల చెంత డాక్టర్స్ డే సందర్భంగా నిష్ణాతులైన డాక్టర్లను సన్మానించి వారి నుంచి అనేక సలహాలు తీసుకోవడం చాలా ఆనందదాయకంగా ఉందని పేర్కొన్నారు.వైద్య వృత్తిలో ఉన్న వారందరూ ప్రజలకు ప్రతినిత్యం అందుబాటులో ఉంటూ రోగులను వారి ప్రాణాలను కాపాడి ఆయా కుటుంబాల్లో ఆనందం నింపేందుకే తామంతా అహర్నిశలు లాభాపేక్ష లేకుండా పనిచేస్తున్నామని తెలిపారు. ఈ సందర్భంగా అలోపతి ఆయుర్వేదం ఫిజియోథెరపీ తదితర రంగాలకు చెందిన వైద్య ప్రముఖులు తమ అభిప్రాయాలను నేటి పరిస్థితులు వస్తున్న సాంకేతికతను వైద్యులందరూ చర్చించారు. అనంతరం సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.ఈ కార్యక్రమం లో ఐఎంఏ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవికృష్ణ, జాతీయ వైస్ ప్రెసిడెంట్ గుణశేఖర్ అండ్ రాజు, జాయింట్ సెక్రెటరీ వెంకటాచలపతి, రాష్ట్ర జనరల్ సెక్రెటరీ ఫనిదర్, కలెక్టెడ్ స్టేట్ ప్రెసిడెంట్ జెసి.నాయుడు,స్టేట్ ఫైనాన్షియల్ సెక్రటరీ రవీంద్రనాథ్,స్విమ్స్ మాజీ డైరెక్టర్లు డాక్టర్ వెంగమ్మ, డాక్టర్స్ సుబ్రహ్మణ్యం, ఎస్వి వైద్య కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ చంద్రశేఖరన్, రుయా సూపరింటెండెంట్ డాక్టర్ రవి ప్రభు,ఆయుర్వేద కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మురళీకృష్ణ,ఏపీ ఆర్థోపెడిక్ సొసైటీ అధ్యక్షులు, ఆస్టర్ నారాయణద్రి హాస్పిటల్ ఎండి డాక్టర్ సునంద్ కుమార్ రెడ్డి,బిఐఆర్ఎసి గవర్నమెంట్ ఆఫ్ ఇండియా బోర్డ్ ఆఫ్ డైరెక్టర్ డాక్టర్ కృష్ణ ప్రశాంతి, తిరుపతి ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ హరికృష్ణ, కార్యదర్శి వెంకటేష్, కోశాధికారి నాగేశ్వర రెడ్డి,ఉపాధ్యక్షులు డాక్టర్ యుగంధర్, మహిళా విభాగం అధ్యక్షురాలు,డాక్టర్ సునీత,ప్రముఖ ఫిజియోథెరపిస్ట్ డాక్టర్ లక్ష్మీ ప్రియా ఒక వైద్యులు ఐ.వి రామచంద్రరావు,రాయపు రమేష్ బాబు, డాక్టర్ జనార్ధన్, ఐఎంఏ సభ్యులు, ప్రముఖ వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

డాక్టర్లపై దాడులు చేయడం శోచనీయం..

దేశంలో డాక్టర్లపై దాడులు ఆగటం లేదని కొందరు లేనిపోని ఆరోపణలతో అనేక రకాలుగా హింసిస్తూ దాడులు నిర్వహించటం దారుణమని ఐఎంఏ జాతీయ అధ్యక్షులు డాక్టర్ అశోకన్ తీవ్రంగా ఖండించారు. డాక్టర్స్ డే సందర్భంగా పాయ్ వైస్రాయిలో జరిగిన కార్యక్రమంలో మీడియాతో ఆయన మాట్లాడుతూ డాక్టర్లు ప్రతినిత్యం ప్రజలకు వైద్య పరంగా సేవలందించేందుకు పరితపిస్తారని పేర్కొన్నారు.ఏ డాక్టర్ కూడా ప్రజల ప్రాణాలతో చెలగాటం ఆడరని,ప్రతి రోగిని బతికించేందుకే ప్రతిక్షణం పరితపిస్తారని పేర్కొన్నారు. అయితే కొందరు వైద్యులను వైద్య వృత్తిని చులకన చేస్తూ మాట్లాడటం దాడులు నిర్వహించటం అవివేకమని తెలిపారు.ఇలాంటి దాడులు నిర్వహించే వారిపై ఆయా రాష్ట్ర ప్రభుత్వాలు,కేంద్ర ప్రభుత్వము ఒక చట్టం తెచ్చి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు.

రైల్వే బ్రిడ్జ్‌పై విజయవంతంగా శ్రీనివాస సేతు గెడ్డెర్ల ఏర్పాటు

తిరుపతి, జూలై 2, మనం న్యూస్: తిరుపతి శ్రీనివాససేతు తుది దశ పనుల్లో భాగంగ రామానుజ సర్కిల్ నుండి ఆర్టిసి బస్ స్టాండ్ ను కలుపుతూ రైల్వే లైన్ పై రెండు మార్గాలను కలుపుతూ నిర్మిస్తున్న బ్రిడ్జ్ పనుల్లో ఐరన్ గెడ్డెర్లను అమర్చే ప్రకియలో భాగంగ ఆదివారం ఉదయం రెండు గెడ్డర్లను విజయవంతంగా ఏర్పాటు చేయడం జరిగింది. గెడ్డెర్ల అమరిక పనులను తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత ఐఏఎస్, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి, రైల్వే అధికారులు, ఇంజనీరింగ్ అధికారులు దగ్గరుండి పర్యవేక్షించినారు. ఈ సంధర్భంగా కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్ రెడ్డి మాట్లాడుతూ

రైల్వే లైన్ పై వున్న శ్రీనివాస సేతు బ్రిడ్జ్ ను కలిపే కీలక ప్రకియలో అతి భారీ ఆరు ఐరన్ గెడ్డెర్లను ఏర్పాటు చేయడం జరుగుతుందని, ముఖ్యమైన రైల్వే బ్రిడ్జ్ కేంద్రీకృత స్థానంపై ఆదివారం ప్రదానమైన రెండు అతిపెద్ద ఐరన్ గెడ్డెర్లను అధికారులు విజయవంతంగ అమర్చడం జరిగిందని, మరో నాలుగు గెడ్డెర్లు అమర్చితే ఈ స్థానంలో పనులు పూర్తి అవుతాయని, ఆ పనులు కూడా రైల్వే వారి సహకారంతో మరో పదిహేను రోజుల్లో పూర్తి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ లడ్డు భాస్కర్, తిరుపతి రైల్వే స్టేషన్ అధికారులు కుప్పాల సత్యనారాయణ, కృష్ణ, సుబ్బారావు, ఆప్కాన్ స్వామి తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మాజీ మంత్రి అమర్‌నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు

పలమనేరు, జూలై 2, మనం న్యూస్: పలమనేరు నియోజకవర్గం పలమనేర్ టౌన్ లో తెలుగుదేశం పార్టీ మాజీ మంత్రి ఎన్ అమర్నాథ్ రెడ్డి జన్మదిన వేడుకలు అత్యంత ఘనంగా పార్టీ కార్యకర్తలు అభి మానులు నిర్వహించారు. ఈ సందర్భంగా పార్టీ పార్టీ కార్యకర్తలు నియోజకవర్గ నలుమూలల నుండి వేలాదిగా తరలివచ్చారు. 500 కిలోల బరువు ఉన్న గజమాలను క్రేన్ల సహాయంతో పలమనేర్ లోని పార్టీ ఆఫీసుకు తీసుకొని వచ్చి అమర్నాథ్ రెడ్డి గారికి పుట్టినరోజు కానుక గా అందించారు140 కిలోల బరువు ఉన్న అతిపెద్ద కేకును ఈ సందర్భంగా ఆయన కట్ చేసి తన అభిమానులకు పార్టీ కార్యకర్తలకు పంచిపెట్టారుఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గత నాలుగు సంవత్సరాలలో జరిగిన ఇబ్బందులను పార్టీ అధ్యక్షులు వారు చంద్రబాబు నాయుడు ఒక కంట కనిపెడుతూ నే ఉన్నారని అధికారంలోకి రాగానే పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటూనే నియోజకవర్గ అభివృద్ధికి తప్పకుండా కృషి చేస్తానని తెలుగుదేశం పార్టీలో అత్యంత సీనియర్ నాయకుడైన నాకు మరియు నాపైన విశ్వాసముంచి అత్యంత ప్రాధాన్యతను ఇస్తున్నారని తెలుగుదేశం పార్టీ అధికారంలోకి

రాగానే నా వంతు కచ్చితంగా నియోజకవర్గ అభివృద్ధికి పాటుపడతానని ఈ సందర్భంగా ఆయన హామీ ఇచ్చారుఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున కార్యకర్తలు అభిమానులు మండల స్థాయి నాయకులు నియోజకవర్గ కార్యకర్తలు పాల్గొని ఆయన పుట్టిన రోజు వేడుకలను అత్యంత ఘనంగా నిర్వహించారు.

మానవత్వం చాటుకున్న కుప్పం సమాచారం సొసైటీ సభ్యులు

కుప్పం, జూలై 2, మనం న్యూస్ : కుప్పం పట్టణంలోని యువత సమాజసేవా నిమిత్తం ప్రారంభించిన కుప్పం సమాచారం సొసైటీ ఆరు సంవత్సరాలు పూర్తి చేసుకున్నారు. కుప్పం మున్సిపాలిటీ పరిధిలోని ఎన్టీఆర్ కాలనీకి చెందిన అష్జల్ అనారోగ్యంతో బాధపడుతు ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నారు. విషయం తెలుసుకున్న సమాచారం సొసైటీ సభ్యులు ఆదివారం ఒక నెలకు సరిపడు నిత్యవసర సరుకులు అందజేయడం జరిగింది. అనారోగ్య బాధితుడికి నిత్యవసర సరుకులు అందజేసి మానవత్వం చాటుకున్నారు. ఈ సందర్భంగా సమాచారం సొసైటీ సభ్యులు మాట్లాడుతూ ఇంతవరకు నిర్వహించిన సేవా కార్యక్రమాలకు సహకరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలియజేశారు. అలాగే భవిష్యత్తులో నిర్వహించబోయే సేవా కార్యక్రమాలకు అందరి సహాయ సహకారాలు ఇలాగే కొనసాగాలని కోరారు. ఈ కార్యక్రమంలో రాజు

వేలు, గని, మతీన్, ఖలీమ్, ఏజాస్, ఇస్మాయిల్, పటేల్ బాబు, సోము, షబ్బీర్, గురు స్వామి, ఉస్మాన్ తదితరులు పాల్గొన్నారు.

మహాపూర్ణాహుతితో ముగిసిన పవిత్రోత్సవాలు



తిరుపతి(టీటీడీ), జూలై 2, మనం న్యూస్: తిరుపతి శ్రీకపిలేశ్వరస్వామివారి ఆలయంలో మూడు రోజుల పాటు జరిగినపవిత్రోత్సవాలు ఆదివారం మహాపూర్ణాహుతితో వైభవంగా ముగిశాయి. ఉదయం యాగశాలపూజ, హోమం, మహాపూర్ణాహుతి, కలశోద్వాసన, మూలవర్లకు కలశాభిషేకం, పట్టుపవిత్ర సమర్పణ చేపట్టారు. సాయంత్రం పంచమూర్తులైన శ్రీసోమస్కందమూర్తి, శ్రీకామాక్షి అమ్మవారు,శ్రీవిఘ్నేశ్వరస్వామి, వళ్లి దేవసేన సమేత శ్రీసుబ్రమణ్యస్వామి, శ్రీచండికేశ్వరస్వామివారి వీధి ఉత్సవం ఘనంగా నిర్వహించారు. పవిత్రోత్సవాల్లో పాల్గొన్న భక్తులకు పవిత్రమాల, తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ డెప్యూటీ ఈవో దేవేంద్రబాబు, ఏఈఓ కె.సుబ్బరాజు, కంకణభట్టార్ ఉదయకుమార్ గురుకుల్, సూపరింటెండెంట్ భూపతి, టెంపుల్ ఇన్స్పెక్టర్లు రవికుమార్, బాలకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

లక్షే లక్ష్యంగా వన్యకుల క్షత్రియ యువత సమావేశం

కుప్పం, జూలై 2, మనం న్యూస్ : కుప్పంమండలం సంబంధించి లక్ష ఓట్ల మెజారిటీ భవిష్యత్తుకు గ్యారెంటీ కార్యక్రమంలో భాగంగా శ్రీ బేట్రాయస్వామి కమ్యూనిటీ హాలు నందు ఏర్పాటు చేసినటువంటి సమావేశానికి వందల సంఖ్యలో తరలివచ్చిన వన్నియ/అగ్ని కుల క్షత్రియ కుటుంబ సభ్యులు. లక్ష ఓట్ల మెజారిటీ సాధనలో భాగంగా వైసీపీకి చెందిన ఓటర్లను మన వైపుకు తీసు కురావడానికి మనం ఏ విధంగా కార్యచరణ చేసుకోవాలి మరియు యువతను, పెద్దలను, కార్యకర్తలను మరియు తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులను అందరినీ సమన్వయం చేయడంలో కుప్పం మండల టిడిపి వన్నియ/అగ్ని కుల క్షత్రియ సమన్వయ కమిటీ చేస్తున్న కృషి గురించి వివరిస్తు రానున్న తరాలకు మన ఆరాధ్య దైవం శ్రీ నారా చంద్రబాబునాయుడు మన కుటుంబ పెద్దగా ముందు చూపుతో అనౌన్స్ చేసినటువంటి భవిష్యత్తుకు గ్యారెంటీ సూపర్ సిక్స్ గురించి వివరించడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ముందుండి నడిపించినటువంటి సమన్వయ కమిటీ సభ్యులకు నాయకులకు అదేవిధంగా ఈ కార్యక్రమానికి విచ్చేసిన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు ధన్యవాదాలు తెలిపారు.

కుప్పంలో ఘనంగా జన్మదిన వేడుకలు

కుప్పం, జూలై 2 , మనం న్యూస్ : కుప్పం మున్సిపాలిటీ కి సంబంధించి మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ ఎం సుబ్రహ్మణ్యం రెడ్డి పుట్టినరోజు సందర్భంగా ఆయన అనుచరులు కుప్పంలో ఘనంగా జన్మదిన వేడుకలు ఆయన నివాసంలో నిర్వహించారు ఆయన మళ్లీ ప్రజాసేవలోకి రావాలని ప్రజలకు సేవ చేయాలని కోరారు త్వరలో మంచి నిర్ణయం తీసుకొని రాజకీయలో ప్రజాసేవకుడిగా ఆయన అనుచరులకి అందుబాటులో ఉంటానని ఆయన చెప్పారు సుబ్రమణ్యం రెడ్డి గారి నాయకత్వం వర్ధిల్లాలని నినాదాలతో పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో లారీ యూనియన్ లీడర్ సంతోష్, మెకానికల్ యూనియన్ హరి, మాజీ తిరుపతి గంగమ్మ గుడి చైర్మన్ సతీష్ ,వెండుగాంపల్లి సర్పంచ్ ధర్మ ,సెల్వం సుబ్బన్న బసవరాజ్ ఇతరులు పాల్గొన్నారు

డయల్ యువర్ కమిషనర్, స్పందన

తిరుపతి, జూలై 2, మనం న్యూస్: డయల్ యువర్ కమిషనర్ మరియు స్పందన కార్య క్రమాలను సద్వినియోగం చేసుకోండని తిరుపతి మునిసిపల్ కార్పొరేషన్ కమిషనర్ హరిత ఐఏఎస్ ఆదివారం ఓక ప్రకటనలో తెలిపారు. తిరుపతి మునిసిపల్ కార్పొ రేషన్ కార్యాలయంలో జులై 3వ తేది సోమవారం ఉద యం 9:30 గంటల నుండి 10:30 గంటల వరకు డయల్ యువర్ కమిషనర్ కార్యక్రమం అదేవిధంగా అర్జీలు, పిర్యాధులు ఇచ్చేవారికి కోసం ఉదయం 10:30 నుండి స్పందన కార్యక్రమం జరుగుతుం దన్నారు. పోన్ ద్వారా పిర్యాధులు చేసేవారు 0877-2227208 కి కాల్ చేసి మాట్లాడవచ్చుని, ఈ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవ ల్సిందిగా తిరుపతి ప్రజలకు కమిషనర్ శ్రీమతి హరిత ఐఏఎస్ గారు తెలిపారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి మరగదంబ ఆలయంలో శాకాంబరి అలంకరణ

కాణిపాకం, జూలై 2, మనం న్యూస్ : శ్రీ స్వామి వారి దేవస్థానం అనుబంధ దేవాలయమున శ్రీ మరగదాంభిక మణికంఠేశ్వర స్వామి వారి దేవస్థానం నందు రేపు ఆషాడ పౌర్ణమి సందర్భంగా అమ్మవార్లకు అత్యంత వైభవంగా ఆలయమునందు శాకాంబరి అలంకారులు నిర్వహించడం జరుగుతుంది, ఈ అలంకరణలకు వివిధ రకాల కూరగాయలు మరియు కరేపాకు, మొక్కజొన్న, వంటివి సుమారు 5 టన్నులు కూరగాయలను పలమనేరు మార్కెట్ అసోసియేషన్ వారు, రవీంద్ర రెడ్డి, బాబు, సోమశేఖర్ నాయుడు, మోహన్ రెడ్డి, స్వామి వారికి విరాళంగా అందజేశారు, ఈ కార్యక్రమంలో ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, సోమశేఖర్ గురుకుల్, తదితరులు ఉన్నారు.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామివారి దేవస్థానంలో పోటెత్తిన భక్తులు

కాణిపాకం, జూలై 2, మనం న్యూస్ : శ్రీ స్వామివారి ఆలయంలో స్వామివారి దర్శనార్థమై పోటెత్తిన భక్తులు, ఆదివారము సెలవు దినము మరియు పౌర్ణమి సందర్భంగా తిరునామలై వెళ్ళు భక్త బృందాలు బస్సులతో కాణిపాకం దేవస్థానం పార్కింగ్లో నిండినది, ఆలయ క్యూలైన్లో భక్తుల రద్దీ.

స్వయంభు శ్రీ వరసిద్ధి వినాయక స్వామి వారి సన్నిధిలో రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్

కాణిపాకం, జూలై 2, మనం న్యూస్ : శ్రీ స్వామివారిని దర్శించుకున్న రాష్ట్ర ఎస్సీ కమిషన్ మెంబర్ పుల్లారావు స్వామి వారిని దర్శించుకున్నారు, వీరికి స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేసి స్వామివారి తీర్థ ప్రసాదాలను అందజేసిన ఆలయ ఏఈఓ రవీంద్రబాబు, ఈ కార్యక్రమంలో సూపర్డెంట్ రంగ స్వామి, టెంపుల్ ఇన్స్పెక్టర్ సురేష్, ఎస్సీ సంఘాల నాయకులు తదితరులు ఉన్నారు.

లక్ష ఓట్లు మెజారిటీ రావాలని నియోజకవర్గ ఇన్‌చార్జి మునిరత్నం కైవరంలో ప్రత్యేక పూజలు



కుప్పం, జూలై 2, మనం న్యూస్ : కుప్పం నియోజకవర్గంలో సంబంధించి మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారికి లక్ష ఓట్ల మెజారిటీ రావాలని కైవరంలో దేవాలయంలో ఉత్సవాల సందర్భంగా పూజలు చేయించిన నియోజకవర్గ ఇన్చార్జ్ పిఎస్.మునిరత్నం మరియు తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

ప్రజలను పీడిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని సాగనంపుదాం

- చంద్రబాబు మేనిఫెస్టో పథకాలు ప్రజలకు తెలియజేద్దాం
- పులివర్తి సుధా రెడ్డి

చంద్రగిరి, జూలై 2, మనం న్యూస్ : ప్రజలను పీడిస్తున్న జగనన్న ప్రభుత్వాన్ని సాగనంపుదాం అని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా పార్లమెంటు చంద్రగిరి నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి పులివర్తి నాని సతీమణి సుధా రెడ్డి అన్నారు. ఆదివారం చంద్రగిరి పట్టణంలోని బీడీ కాలనీ, సప్తగిరి కాలనీ(జోగల కాలనీ)లలో బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జ్ లతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా స్థానిక నేతలు ఆమెకు ఘన స్వాగతం పలికారు. డ్రైనేజీ, కాలువలు, ఆట స్థలం, ఫించన్లు, ఇంటి పట్టాలు మంజూరు వంటి సమస్యలను స్థానికులు ఆమె దృష్టికి తీసుకువచ్చారు. ఉర్దూలో ప్రసంగించి ముస్లిం మహిళలు సోదరులను ఆకట్టుకున్నారు .ముస్లిం యువతకు ఆట స్థలం ఏర్పాటుకు సంసిద్ధత వ్యక్తం చేశారు. సుధా రెడ్డి ఉర్దూలో మాట్లాడటంతో ముస్లిం మహిళలు ఎంతగానో ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నేటి వైసిపి పాలకులు దోచుకోవడానికి దాచుకోవడానికి పరిమితమయ్యారని ప్రజాసంక్షేమాన్ని మరిచిపోయారని ఆగ్రహం వ్యక్తం చేశారు. యువతను గంజాయి మత్తులోకి తోసారని ఆవేదన వ్యక్తం చేశారు. మినీ మేనిఫెస్టోను ప్రజల్లోకి విస్తృతంగా తీసుకెళ్లాలని సూచించారు. మినీ మేనిఫెస్టో ద్వారా ఒక్కో కుటుంబానికి ఏటా రూ.1.22 లక్షలు ఆర్థికసాయం అందుతుందని ఆమె వివరించారు. ప్రతి కుటుంబానికి సంవత్సరంలో ఉచితంగా 3 గ్యాస్ సిలిండర్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం కల్పించనున్నట్లు చెప్పారు. రాష్ట్రంలో సంపద పెంచాలన్న, పేదలకు పంచాలన్నా తెలుగుదేశం పార్టీతోనే సాధ్యమని వివరించారు. జగనన్న ప్రభుత్వం పై ప్రజలు విరక్తి చెందారని ఆరోపించారు. పెరుగుతున్న నిత్యావసరాలతో, అంతంత మాత్రంగా వస్తున్న జీతాలతో కుటుంబాలను ఎలా పోషించుకోవాలో తెలియక బతుకు జీవుడా అంటూ కాలం వెళ్లదీస్తున్న ప్రజలపైప్రభుత్వం మరింత భారాన్ని మోపుతోందన్నారు. ఓవైపు పెట్రోల్, డీజిల్ రేట్లు భగ్గుమం టున్నాయని మరోవైపు విద్యుత్ బిల్లులు చూస్తే షాక్ కొడుతున్నాయని ఎద్దేవా చేశారు. చాలా చోట్ల లబ్ధిదారులకు సంక్షేమ పథకాలు అందడం లేదని, వస్తున్న పథకాలను ఏదో కారణాలు చెప్పి మధ్యలోనే ఆపేస్తున్నా రని పులివర్తి సుధారెడ్డి అన్నారు. ప్రజలను ఆదుకోవాల్సిన సర్కారే ఇలా భారం మోపుతుంటే భరించలేక ఈ పాలన మాకొద్దు బాబోయ్ అంటూ భయభ్రాంతులకు గురవుతున్నారు అన్నా రు.ఈ విషయాలను ముఖ్యమంత్రి, నాయకులు మొఖం మీద చెప్పుతున్నారని పేర్కొన్నారు. ఓటమి భయం వైసీపీని వెంటాడుతుం డడంతో దొంగ ఓట్లను చేర్చటానికి కుట్రలు పన్నుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు 2019లో ఓట్లు కోసం వచ్చిన ఎమ్మెల్యే మళ్లీ మా ప్రాంతంలో అడుగుపెట్టలేదని గ్రామస్తులు ఆమెకు తెలిపారు. అలాంటి నాయకుడుకి ఓటు వేసి మోసపోయామని ఈసారి పులివర్తి నానిని భారీ మెజారిటీతో గెలిపించుకుంటామని ప్రజలు ముక్తకంఠంతో చెప్పారు. దీంతో వైకాపా నేతల్లో ఓటమి భయం పట్టుకుందని అన్నారు. మళ్లీ దొంగ ఓట్లు నమోదుకు కసరత్తు చేస్తున్నారని ఇందులో భాగంగా,చంద్రగిరి నియోజకవర్గంలో సుమారు 18వేల ఓట్లు తొలగించారని ఆమె ఆరోపించారు. ఇందులో తెలుగుదేశం పార్టీ సానుభూతి పరులు ఓట్లు దాదాపు 15 ఉన్నట్లు తెలిపారు. అంతే కాకుండా బోగస్ ఓట్లు భారీగా నమోదు చేయిస్తున్నారని మండిపడ్డారు. పోలింగ్ బూతులు మార్చి ఓటర్లను అయోమయానికి గురిచేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. బూత్ కన్వీనర్లు, క్లస్టర్ ఇన్చార్జు అత్యంత జాగ్రత్తగా ఓటరు వెరిఫికేషన్ చేయాలని దిశానిర్దేశం చేశారు. ఇటీవల ప్రమాదానికి గురైనదళిత ఐక్యవేదిక అధ్యక్షుడు శంకర్‌ను పరామర్శించారు. కుటుంబ సభ్యులకు ధైర్యం చెప్పారు. శంకర్ త్వరగా కోలుకోవాలని ఆమె ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు, నాయ కులు, మహిళలు, పలువురు పాల్గొన్నారు.

తొలగించిన విగ్రహాలని తిరిగి ఏర్పాటు చేయండి

- కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ్

తిరుపతి కార్పొరేషన్, జూలై 2, మనం న్యూస్ : తిరుపతి శ్రీనివాస సేతు నిర్మాణ పనుల్లో భాగంగా శ్రీనివాస సేతు ఏర్పాటు కోసం తొలగించిన ప్రతి ఒక్క ప్రతిష్టాత్మక, మహ నీయుల విగ్రహాలను తిరిగి పూర్తి అయిన శ్రీనివాస సేతు క్రింద ఏర్పాటు చేయాలని తిరుపతి నగరపాలక సంస్థ కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి మున్సిపల్ అధికారులకు సూచనలు జారీ చేశారు. శ్రీనివాస సేతు తుది దశ పనుల్లో భాగంగా ఆర్టీసీ బస్టాండ్ ముందరన్న ప్రాంతాన్ని ఆది వారం కమిషనర్ హరిత, డిప్యూటీ మేయర్ భూమన అభినయ రెడ్డి పరిశీలించి అధికారులకు తగు సూచనలు జారీ చేశారు. గతంలో ఈ ప్రాంతంలో ఎమ్మెస్ సుబ్బలక్ష్మి, తెలుగు తల్లి విగ్రహాలు అదేవిధంగా పూర్ణకుంభం ఉండేవని, శ్రీనివాస సేతు పనుల్లో భాగంగా వాటిని భద్రంగా తొలగించి భద్రప రచడం జరిగిందని, శ్రీనివాससేతు పనులు పూర్తి అయిన వెంటనే ఆయా విగ్రహాలను ఏఏ స్థలాలలో ఉంచాలో పరిశీలించి తగు జాగ్రత్తలతో వాటిని ఏర్పాటు చేయాలన్నారు. అదేవిధంగా యాత్రీకులు ఎక్కువగా తిరిగే ఈ ప్రాంత పరిసరాలు శుభ్రంగా వుండడంతో బాటు, ఆకర్షణియంగా వుండేలా రూపొందించాలన్నారు. ఈ కార్యక్రమంలో తిరుపతి మున్సిపల్ సూపరింటెండెంట్ ఇంజనీర్ మోహన్, మున్సిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, కార్పొరేటర్ లడ్డు భాస్కర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

మహిళా ఎస్ఐ ముబీన్ తాజ్ నిశ్చితార్థ వేడుకలు

కురబలకోట, జూలై 2, మనం న్యూస్ : కురబలకోట (ముదివేడు) పోలీస్ స్టేషన్ తొలి మహిళా ఎస్ఐ జి.ముబీన్ తాజ్ నిశ్చితార్థ వేడుకలు ఆదివారం అంగళ్లులోని భారత్ కళ్యాణ మండపంలో ఘనంగా జరిగాయి. నంధ్యాల జిల్లా ఆత్మకూరుకు చెందిన పి.ఖాధర్ వల్లితో ఈమెకు పెళ్లి నిశ్చయం అయ్యింది. ఇతను ఇండియన్ ఎయిర్ ఫోర్స్ (భారత వాయుసేన)లో న్యూఢిల్లీలో ఏరోనాటికల్ ఇంజినీరింగ్ విభాగంలో అధికారిగా పని చేస్తున్నారు. ఈ పంక్షన్‌కు వివిధ శాఖల అధికారులు, ప్ర జాప్రతినిధులు, నాయకులు, బంధుమిత్రులు హాజరయ్యారు. కాబోయే వధూవరులను నిండు మనస్సుతో ఆశీర్వదించారు

వేడుకగా శ్రీ కృష్ణాశ్రమ వార్షికోత్సవం

ఏర్పేడు, జూలై 2, మనం న్యూస్: తిరుపతి జిల్లా ఏర్పేడు మండలం బండారుపల్లిలోని శ్రీకృష్ణాశ్రమ 44 వ వార్షకోత్స వంను ఆదివారం వేడుకగా నిర్వహించారు. శ్రీ సదానంద స్వాముల వారి అధ్యర్యము లో వార్షికోత్సవ వేడుకలను నిర్వహిస్తున్నారు. రెండో రోజుకార్యక్రమంలో భాగంగా శ్రీ శివానంద గిరిస్వాములు,శ్రీ స్వ స్వరుపానంద స్వాములు,శ్రీ రామకృష్ణనంద స్వాములు,శ్రీ సర్వత్మనంద స్వాములు,శ్రీ కేశవానంద స్వాములు వారి ఆధ్యాత్మిక భోధనలను భక్తులకు వినిపించారు.వీరి తోపాటుప్రముఖ అధ్యాత్మి క వేత్త పారిశ్రామిక వేత్త మాజీ సర్పంచ్ బొల్లినేని జగన్నాథం నాయుడు ఉత్సవాల్లో పాల్గొన్నారు.

అక్రమార్కులకు 'బదిలీ' బహుమతి

- డా.యం.ఉమేష్ రావు'

తొట్టంబేడు, జూలై 2, మనం న్యూస్: దోచుకో – దాచుకో' అనే దోపిడీ సిద్ధాంతానికి ఏమాత్రం తీసిపోని విధంగా శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని అధికారులు పాలకులకు తొత్తులుగా మారి ప్రజా సంపదను కొల్లగొడుతున్న అక్రమార్కులకు 'బదిలీ' రూపంలో బహుమతిని అందజేసి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం కనీస చర్యలు కూడా తీసుకోకుండా అవినీతి పరుల కొమ్ముకాస్తున్నదని తెలుగు నాడు విద్యార్థి సమాఖ్య మాజీ రాష్ట్ర కార్యదర్శి మరియు బిసి వెల్ఫేర్ జెఎసి రాష్ట్ర కార్యదర్శి డా.యం.ఉమేష్ రావు ఆరోపించారు.వైకాపా అధికారంలోకి వచ్చింది మొదలు శ్రీకాళహస్తి నియోజకవర్గంలో భూదోపిడీ యధేచ్ఛగా జరగడానికి కొందరు రెవెన్యూ అధికారులు ప్రత్యక్షంగానూ, పరోక్షంగానూ సహకరిస్తున్న ఉదంతాలు కంటికి కనిపిస్తున్నా ఉన్నతాధికారులు అక్రమాలకు పాల్పడుతున్న అవినీతిపరులపై క్రమశిక్షణ చర్యలు తీసుకోకపోవడంతో దోపిడీ పతాక స్థాయికి చేరుకున్నదని ఉమేష్ ఆరోపించారు.తొట్టంబేడు మండలంలోని పలు మాన్యం భూములకు సంబంధించిన రికార్డులను తారుమారు చేసి ప్రైవేటు వ్యక్తులకు ధారాదత్తం చేయడంలో క్రియాశీలకంగా వ్యవహరించిన అధికారులను బదిలీలపై పంపి వైకాపా ప్రభుత్వం అక్రమార్కులకు అండగా నిలబడిందని ఉమేష్ ఆరోపించారు.తొట్టంబేడు మండల పరిధిలోని ఈదులగుంటకు చెందిన చెరువు పొరంబోకు భూమిని ప్రైవేటు వ్యక్తుల పరం చేసిన రెవెన్యూ అధికారులపై వైకాపా నాయకుల చల్లని దీవెనలు ఉండటం వాస్తవం కాదా అని ఉమేష్ ప్రశ్నించారు.అత్యంత ప్రాముఖ్యత కలిగిన రేణిగుంట మండలంలోని భూములకు రెక్కలు వచ్చి ఎగిరి పోతుంటే చోద్యం చూస్తున్న ప్రభుత్వం, భూ దోపిడీ కారకులను నావ మాత్రపు బదిలీలతో ఘనంగా సత్కరిస్తోందని ఉమేష్ ఆరోపిం చారు. శ్రీకాళహస్తి పట్టణానికి చెందిన రాజీవ్నగర్‌లోని పట్టాలను అమ్ముకోవడం ద్వారా కోట్ల రూపాయలు సంపాదించిన పెద్ద చేపలను చాలా జాగ్రత్తగా బదిలీ చేసి, అక్రమార్కులను రక్షించడంలో వైకాపా నాయకుల కృషి అమోఘమని ఉమేష్ ఎద్దేవా చేశారు.శ్రీకాళహస్తి నియోజకవర్గ స్థాయిలో వైకాపా నాయకుల అవినీతి, అక్రమాలలో భాగస్వాములైన ప్రతీ ఒక్క అధికారిని రాబోయే రోజుల్లో దోషులుగా నిలబెట్టి దోచుకున్న ప్రజా సంపదను తిరిగి స్వాధీనం చేసుకుంటామని ఉమేష్ హెచ్చరించారు. ఇప్పటికైనా అధికారులు రాజ్యాంగానికి లోబడి పనిచేయాలని ఉమేష్ హితవు పలికారు.

రేపు ముఖ్యమంత్రి చిత్తూరు పర్యటన

- ముఖ్యమంత్రి పర్యటన ప్రాంతాలను పరిశీలించిన ఎమ్మెల్సీ తలశీల రాఘురాం

చిత్తూరు, జూలై 2, మనం న్యూస్ : ఈ నెల 4 న రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి చిత్తూరు పర్యటనలో భాగంగా జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్,ఎస్పీ రిశాంత్ రెడ్డి,చిత్తూరు పార్లమెంట్ సభ్యులు యన్.రెడ్డెప్ప,చిత్తూరు శాసన సభ్యులు అరణి శ్రీనివాసులతో కలసి భద్రత ఏర్పాట్లుపై సమీక్షించారు.శనివారం సాయంత్రం స్థానిక మోసానికల్ గ్రౌండ్ స్పోర్ట్స్ కార్యలయం నందు రాష్ట్ర ముఖ్యమంత్రి పర్యటనకు సంబంధించి ఏర్పాట్లు పై సమీక్షించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి కాన్వయ నందు వైద్య ఆరోగ్య శాఖ స్పెషలిస్ట్ డాక్టర్ల, అంబులన్స్, ఏర్పాటు చేయాలని, ఫైర్ అధికారులు ఫైర్ సేఫ్టీకి సంబంధించి హెలీప్యాడ్ల నందు మరియు కాన్వయ లో ఫైర్ వాహనాలను ఏర్పాటు చేయాలని , ఫుడ్ సేఫ్టీ,పోలీసు బందోబస్తు పటిష్టంగా ఉండాలని ఎస్పీకి సూచించారు. ఈ నెల 4 న ముఖ్యమంత్రి చిత్తూరు జిల్లా కేంద్రం లో పర్యటించే ప్రాంతాలను పరిశీలించారు. ముందుగా మెసానికల్ గ్రౌండ్ నందు ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను పరిశీలించి అనంతరం ముఖ్యమంత్రి రోడ్డు మార్గాన ఫారెస్ట్ ద్వారా గంగినేని చెరువు ,చౌడేశ్వరి సర్కిల్ ద్వారా విజయ డైరీకి చేరుకొని అమూల్ డైరీని ప్రారంబించే డైరీని పరిశీలించి, ఆతర్వాత పోలీసు పెరేడ్ గ్రౌండ్ నందు నిర్వహించే బహిరంగ సభ మరియు బహిరంగ సభ దగ్గర ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను పరిశీలించి, అనంతరం గుడిపాల మండ లం, చీలాపల్లి వద్ద ఉన్న సీఎంసీ ఆసుపత్రి ఆవరణలో ఏర్పాటు చేసిన హెలీప్యాడ్‌ను,300 పడకల ఆసుపత్రికి నిర్వహించే భూమి పూజ కార్యక్రమంలో ఏర్పాట్లు పరిశీలించారు.ఈ కార్యక్రమంలో జేసిపి.శ్రీ నివాసులు, అడిషనల్ ఎస్పీలు సుధాకర్,శ్రీ లక్ష్మి, డిఆర్ఓ యన్. రాజ శేఖర్,జడ్పీ సీఈ ఓ.యం. ప్రభాకర్ రెడ్డి, ఆర్డీఓ రేణుక, డిప్యూటీ కలెక్టర్ కిరణ్మయి, వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగ వైభవంగా అగ్నిగుండ మహోత్సవం

- అగ్నిగుండ ప్రవేశం చేసిన వేలాది మంది భక్తులు
- ఏర్పాట్లను పర్యవేక్షణ చేసిన పాలక మండలి, అధికారులు

శ్రీకాళహస్తి, జూలై 2, మనం న్యూస్ : శ్రీ ద్రౌపది సమేత ధర్మరాజు స్వామి బ్రహ్మోత్సవాల్లోభాగంగా ఆదివారం మహోన్నత ఘట్టం అయినఅగ్నిగుండ మహోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. ఆదివారం ఉదయం దుశ్శాసన దుర్యోధన వద అనంతరం అగ్నిగుండం పూర్ణాహుతి కార్యక్రమాన్ని చేపట్టారు. ధర్మరాజుల స్వామి ఆలయం నుంచి అర్చకులు నిప్పు కనికలను మల్లెపూల చేండు లో మంగళ వాయి ద్యాలు నడుమ ఊరేగింపుగా అగ్నిగుండం వద్దకు తీసుకువచ్చారు. అగ్ని గుండం చుట్టూ ప్రదక్షిణలు నిర్వహించి, వేద పండితుల మంత్రోచ్చా రణల నడుమ పూజలు నిర్వహించారు. అనంతరం శ్రీకాళహస్తీశ్వర స్వామి వారి దేవస్థానం ధర్మకర్త మండలి అధ్యక్షులు అంజూరు తారక శ్రీనివాసులు, ఈవో సాగర్ బాబు పాలకమండలి సభ్యులు కర్పూరం తో వెలిగించి అగ్నిగుండాన్ని శాస్త్రోక్తంగా పూర్ణాహుతి చేసి రగిలింప చేశారు. వేలాది మంది భక్తులు పసుపు వస్త్రాలు ధరించి, కంకణ దారులై అగ్నిగుండ ప్రవేశం చేశారు. కార్యక్రమాలను, భక్తుల కోసం వసతులను ట్రస్ట్ బోర్డు చైర్మన్, ఈఓ లు పర్యవేక్షించారు.

నేడు మండలంలో ముగ్గురు టిడిపి నేతలు అనారోగ్యంతో మృతి

రామకుప్పం, జూలై 2, మనం న్యూస్ : రామకుప్పం మండలంలో ఆదివారం ముగ్గురు టి.డి.పి నేతలు అనారోగ్యంతో మరణించినట్లు మండల టి.డి.పి అధ్యక్షుడు ఏ. ఆనందరెడ్డి తెలిపారు మండలంలోని చెల్దిగానిపల్లి పంచాయితీ చెల్దిగానిపల్లి గ్రామంలో టి. డి. పి సీనియర్ నేత మునెప్పదాసు అనారోగ్యంతో మృతి చెందారు మరియు ఉన్సీగానిపల్లి గ్రామపంచాయితీ గుళిపల్లిలో గ్రామం టి.డి.పి కార్యకర్త చిన్నక్క ఆదివారం అనారోగ్యంతో మరణించడంతో బాధిత కుటుంబ సభ్యులకు పార్టీ తరపున 7 వేలు ఆర్థికసహాయం అందిం చామన్నారు రామకుప్పం మేజర్ పంచాయితీ రామకుప్పం పాత మసీదు వీధిలో ఉన్న టి.డి.పి సీనియర్ కార్యకర్త బాబు సాహెబ్ ఆదివారం అనారోగ్యంతో మృతి చెందడంతోపార్టీ తరపున బాధిత కుటుంబ సభ్యులకు 10 వేలు ఆర్థిక సహాయం అందించి వీరి మృతదే హానికి నివాళ్లర్పించారు ఈ కార్యక్రమంలోమండల టి.డి.పి అధ్యక్షూడు ఏ. ఆనంద రెడ్డితో పాటు మాజీ మండల వైస్ అధ్యక్షుడు భార్గవి చిన్నికృష్ణ, నరసింహులు మైనార్టీ సెల్ అధ్యక్షుడు బి. ఎస్ సలాం రామకృష్ణప్ప, వెంకటరమణ ఆదిల్, నియోసాబ్, నిసార్, రియాజ్, అప్పు హ్యాపీజ్ రఘు సుధాకర్ రెడ్డి, నాదీమ్ బాషా, ఉన్సీగానిపల్లి మాజీ సర్పంచులు రామమూర్తి మహాదేవి జయశంకర్, కృష్ణారెడ్డి శంకర్ షణ్ముగాం మహేంద్ర మనీష రామలింగం సుభాష్ హరి ము ని రాఆగరాజు గోపి కేశవులునాయుడు చాన్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు

కోలా ఆనంద్ కుమార్ ఎమ్మెల్యే కావాలని మొక్కులు తీర్చుకున్న బిజెపి నాయకురాలు

శ్రీకాళహస్తి, జూలై 2, మనం న్యూస్: శ్రీకాళహస్తీశ్వరా స్వామివారి దేవస్థానానికి అనుబంధ దేవాలయం అయిన ద్రౌపతి దేవి సమేత ధర్మరాజ స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈ సాయంత్రం జరిగిన అగ్నికుండా ప్రవేశములో శ్రీకాళహస్తి పట్టణ భాజపా మహిళమోర్చా నాయకురాలు మల్లీశ్వరమ్మ, అధ్యక్షురాలు సుశీలమ్మ, హేమా, సబితా, లలిత, కవిత, నాగమ్మ, లక్ష్మి, గురమ్మ, భవానీ, ఇంద్రమ్మ, సుబ్రమణ్యం, మారుకొండయ్య, గోకుల్ కుమార్ మొత్తం 15 మంది తమ మొక్కులు తీర్చుకొని తమ నాయకుడు వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో కోలా ఆనంద్ ఎమ్మెల్యే కావాలని కోరారు.

రామ్ మాధవ్‌ని కలసిన కోలా ఆనంద్ కుమార్

శ్రీకాళహస్తి, జూలై 2, మనం న్యూస్ : బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి వారణాసి రామ్ మాధవ్ ఆదివారం తిరుపతికి విచ్చేసారు. రామ్ మాధవ్ ని రాష్ట్ర మీడియా ప్రతినిధి, శ్రీకాళహస్తి నియోజకవర్గ పార్టీ కన్వీనర్ కోలా ఆనంద్ కుమార్ కలసి శ్రీకాళహస్తి దేవస్థాన శేషావస్త్రమును కప్పి, తీర్థప్రసాదాలను అందజేశారు. రామ్ మాధవ్ జాతీయ రాజకీయ నాయకులుగా, రచయితగా, జర్నలిస్ట్‌గా అనేక రాష్ట్రాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ ప్రచారకర్తగా పనిచేశారు.

ఎస్‌వి నాయుడుకి సన్మానం

శ్రీకాళహస్తి, జూలై 2, మనం న్యూస్ : ఇటీవల తెలుగు దేశం పార్టీలో చేరిన ఏసివి నాయుడును ప్రతి రోజూ ఏదో ఒక నియోజకవర్గం టిడిపి నాయకులు కలిసి తమ మద్దతును తెలుపుతూ, సన్మానం చేస్తున్నారు. అందులో భాగంగా ఆదివారం నాగలాపుంకి చెందిన టీడీపీ నేతలు సన్మానం చేశారు. కార్యక్రమంలో నాగలాపురం టీడీపీ అధ్యక్షులు శ్రీనివాస యాదవ్, జనరల్ సెక్రటరీ పార్తిభన్, క్లస్టర్ ఇంచార్జీ ఏం. డి.కుమార్, మండల ఇంచార్జీ నెల్సన్ మండేలా, టిడిపి యూత్ తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

మహా రాజకీయాల్లో ట్విస్టులే ట్విస్టులు

ముంబయి, జూలై 2: మహారాష్ట్ర రాజకీయాలు చదరంగాన్ని తలపిస్తున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో ఊహించలేనంతగా కీలక మార్పులు చోటు చేసుకుంటున్నాయి. ఏ పార్టీ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తోందో, ఎప్పుడు కుప్పకూలిపోతుందో తెలియని పరిస్థితులు ఏర్పడుతున్నాయి. ఏడాది క్రితం శివసేన పార్టీ రెండుగా చీలిపోయి మహావికాస్ అఘాడీ ప్రభుత్వం కుప్పకూలిపోగా.. తాజాగా ప్రతిపక్ష ఎన్సీపీ కూడా అదే బాటలో పయనిస్తోంది. అసెంబ్లీలో ఆ పార్టీకి మొత్తం 53 స్థానాలు ఉండగా.. అందులో 30 మంది ఎమ్మెల్యేలు అజిత్‌పవర్‌తో కలిసి అధికారకూటమికి మద్దతు పలికారు. తాజా పరిణామాలను పరిశీలిస్తే.. గతంలో శివసేన విషయంలో ఏం జరిగిందో.. ఇప్పుడు కూడా అదే తరహా పరిణామాలు చోటు చేసుకోవడం గమనార్హం. అధికారకూటమిలో చేరిన ఎన్సీపీ ఎమ్మెల్యేలపై ఆ పార్టీ అనర్హత వేటు వేసే అవకాశముంది. లేదంటే.. గతంలో శిందే వర్గం నిరూపించుకున్నట్లుగా.. అజిత్ పవార్ వర్గం తమదే అసలైన ఎన్సీపీ అని తేల్చుకోవాల్సి ఉంటుంది.

ట్విస్టులే ట్విస్టులు

2019 అసెంబ్లీ ఎన్నికల తర్వాత మహారాష్ట్ర రాజకీయాలు వరుస ట్విస్టులు ఇస్తున్నాయి. ఈ ఎన్నికల్లో మొత్తం 288 స్థానాలకు గానూ బీజేపీ 105 స్థానాల్లో విజయం సాధించగా.. శివసేన 56, ఎన్సీపీ 54, కాంగ్రెస్ 44 స్థానాలు సాధించాయి. బీజేపీ, శివసేన కలిసి ప్రభుత్వ ఏర్పాటుకు అవసరమైన 145 స్థానాలు సాధించినప్పటికీ.. సీఎం పదవి అంశంపై శివసేన తన పట్టు విడవలేదు. దీంతో ప్రభుత్వం ఏర్పాటు కాలేదు. ఫలితంగా రాజకీయ సంక్షోభం ఏర్పడి రాష్ట్రపతి పాలన అమల్లోకి వచ్చింది. కొన్నాళ్లకు బీజేపీ, ఎన్సీపీ నేత అజిత్ పవార్ కలిసి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసింది. బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడణవీస్ ముఖ్యమంత్రిగా, అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కానీ అజిత్‌కు ఎన్సీపీ నుంచి ఎవరు మద్దతు ఇవ్వకపోవడంతో బలపరీక్షకు ముందే వీరిద్దరూ రాజీనామా చేశారు.

ఈ క్రమంలో నవంబరు 29, 2019న శివసేన, ఎన్సీపీ, కాంగ్రెస్ కలిసి 'మహా వికాస్ అఘాడీ కూటమి'ని ఏర్పాటు చేశాయి. ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రి బాధ్యతలు చేపట్టారు. ఆ తర్వాతి కాలంలో రాజకీయ విభేదాలతో శివసేన రెండు వర్గాలుగా చీలిపోయింది. ప్రస్తుత ముఖ్యమంత్రి శిందే వర్గంలోని 30 ఎమ్మెల్యేలు తమదే అసలైన శివసేన అంటూ గవర్నర్‌కు లేఖ రాశారు. అంతేకాకుండా ఉద్ధవ్ ఠాక్రేకు తమ మద్దతును ఉపసంహరించుకున్నట్లు ప్రకటించారు. స్వతంత్ర ఎమ్మెల్యేలతో కలిసి 50 మంది మద్దతు తమకు ఉందని అసెంబ్లీలో పెద్ద పార్టీ బీజేపీ కూడా తమకు మద్దతు పలుకుతోందని దీంతో ప్రభుత్వం ఏర్పాటుకు అనుమతివ్వాలని గవర్నర్‌ను కోరారు. అనంతరం ఉద్ధవ్ బలనిరూపణ చేసుకోవాల్సి వచ్చింది. ఈ క్రమంలో బలనిరూపణకు ముందే ఉద్ధవ్ ముఖ్యమంత్రి పదవికి రాజీనామా చేశారు. శివసేనలోని శిందే వర్గానికి బీజేపీ మద్దతు తెలపడంతో.. శిందే ముఖ్యమంత్రిగా, బీజేపీకి చెందిన ఫడణవీస్ ఉపముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టారు. మహారాష్ట్రలో ప్రస్తుతం ఈ ప్రభుత్వం పాలన సాగిస్తోంది.

ఎన్సీపీలో కుదుపు

గతంలో శివసేనలో చోటు చేసుకున్న పరిణామాలే ఇప్పుడు ఎన్సీపీలోనూ కనిపిస్తున్నాయి. ఇటీవల పార్టీ కీలక బాధ్యతలను ఎన్సీపీ అధినేత శరద్‌పవార్ తన సోదరుని కుమారుడు అజిత్ పవర్‌ను కాదని, కుమార్తె సుప్రియా సూలేకు అప్పగించారు. పార్టీకి ఇద్దరు కార్యనిర్వాహక అధ్యక్షులను నియమించిన ఆయన.. సుప్రియా సూలేతోపాటు పార్టీ సీనియర్ నేత ప్రఫుల్ పటేల్‌కు ఆ బాధ్యతలు అప్పగించారు. దీంతో అజిత్ పవార్ చిన్నబుచ్చుకున్నట్లు ఇటీవల వార్తలు వచ్చాయి. ప్రస్తుతం ప్రతిపక్షనేతగా ఉన్న ఆయన.. తన వర్గంతో కలిసి అధికార పక్షానికి మద్దతివ్వడం రాజకీయంగా చర్చనీయాంశమవుతోంది. అంతేకాకుండా ఈ పరిణామం ఎన్సీపీ భవితవ్యంపైనా ప్రశ్నలు సంధిస్తోంది. ఒకవేళ అజిత్ పవర్ నిర్ణయాన్ని ఎన్సీపీ అధిష్ఠానం వ్యతిరేకిస్తే.. ఆ వర్గం ఎమ్మెల్యేలపై అనర్హత వేటు వేసే అవకాశం ఉంది. ఇదే జరిగితే.. తమ వర్గమే అసలైన ఎన్సీపీ అని అజిత్పవార్ నిరూపించుకోవాల్సి ఉంటుంది.

వరుసగా మూడోసారి అజిత్ ప్రమాణస్వీకారం

సాధారణంగా ఎన్నికల తర్వాత ప్రభుత్వం ఏర్పాటైనప్పుడు, మంత్రివర్గ విస్తరణ సమయంలో ప్రమాణస్వీకారాలు జరుగుతుంటాయి. ఐదేళ్ల ప్రభుత్వ కాలంలో ఒకట్రెండు మహా అయితే మూడు సార్లు జరగొచ్చు. కానీ, మహారాష్ట్రలో మాత్రం 2019 నుంచి ఇప్పటి వరకు 4 సార్లు ప్రమాణస్వీకార కార్యక్రమం జరిగింది.

2019 నవంబరులో తొలిసారి బీజేపీకి చెందిన దేవేంద్ర ఫడణవీస్ ముఖ్యమంత్రిగా, అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. కేవలం 80 గంటల వ్యవధిలోనే వీరిద్దరూ రాజీనామా చేశారు.

అక్కడికి నెల రోజుల్లోనే ఎన్సీపీ, కాంగ్రెస్తో కలిసి మహావికాస్ అఘాడీ కూటమిని ఏర్పాటు చేసిన శివసేన (అవిభక్త శివసేన) నేత ఉద్ధవ్ ఠాక్రే ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఉపముఖ్యమంత్రిగా అజిత్ పవార్ బాధ్యతలు చేపట్టారు.

గతేడాది జూన్‌లో శివసేన నేత, ప్రస్తుత ముఖ్యమంత్రి ఏక్‌నాథ్ శిందే తిరుగుబావుటా ఎగురవేయడంతో ఆ పార్టీలో చీలిక ఏర్పడింది. తదనంతర పరిణామాలతో జూన్ 30న ఏక్‌నాథ్ శిందే ముఖ్యమంత్రిగా, దేవేంద్ర ఫడణవీస్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు.

తాజాగా అధికార పక్షానికి మద్దతు పలికిన అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. తొలి మూడు ప్రమాణస్వీకారాలను అప్పటి గవర్నర్ భగత్‌సింగ్ కోశ్యారీ జరిపించగా.. తాజా కార్యక్రమాన్ని గవర్నర్ రమేశ్ బయాస్ నిర్వహించారు.

ఎమ్మెల్యేలందరూ నాతోనే..

- ఉపముఖ్యమంత్రిగా ప్రమాణం చేసిన ఎన్సీపీ నేత అజిత్ పవార్

ముంబయి, జూలై 2: మహారాష్ట్ర రాజకీయాల్లో అనూహ్య పరిణామం చోటు చేసుకుంది. అసెంబ్లీలో విపక్షనేతగా ఉన్న నేషనలిస్ట్ కాంగ్రెస్ పార్టీ కీలక నేత అజిత్ పవర్ అధికార పక్షంలో చేరారు. ముఖ్యమంత్రి షిండేతో భేటీ అనంతరం.. తన మద్దతుదారులు 9 మందితో కలిసి గవర్నర్‌ను కలిశారు. వెనువెంటనే మంత్రిగా, ఉప ముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేశారు. ఆయనతోపాటు ఛగన్ భుజ్బల్, దిలీప్ వాల్సే పాటిల్, ధర్మారావ్ అట్రాం, సునీల్ వాల్సాడే, అదితి ఠాక్రే, హసన్ ముష్రీఫ్, ,దనుంజయ్ ముండే, అనిల్ పాటిల్ మంత్రులుగా ప్రమాణస్వీకారం చేశారు. అంతకుముందు పార్టీ ఎమ్మెల్యేలు, నేతలతో విడిగా అజిత్‌పవర్ తన స్వగృహం దేవగిరిలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో శరద్ పవర్‌కుమార్తె సుప్రియా సూలే సహా పలువురు ఎన్సీపీ నాయకులు హాజరయ్యారు. ఈ సమావేశం నుంచి సుప్రియ అర్ధంతరంగా బయటకు వెళ్లిపోయారు. అనంతరం అజిత్ పవార్ రాజ్‌భవన్‌కు తరలివెళ్లగా.. సీఎం ఏక్‌నాథ్ షిందే సైతం అక్కడికి చేరుకున్నారు. ఈ క్రమంలోనే అజిత్‌కు ఉపముఖ్యమంత్రి పదవి కట్టబెట్టే అవకాశాలు ఉన్నాయనే వార్తలు వచ్చాయి. రాష్ట్ర అసెంబ్లీలో ప్రతిపక్ష నేత పదవి నుంచి వైదొలగాలని భావిస్తున్నట్లు అజిత్ ప్రకటించిన కొన్ని రోజులకే ఈ పరిణామం చోటు చేసుకోవడం గమనార్హం. ఎన్సీపీ ఎమ్మెల్యేలందరూ తనతోనే ఉన్నారని, ఒక పార్టీగానే ఏక్‌నాథ్ షిండే ప్రభుత్వానికి మద్దతు పలికినట్లు మహారాష్ట్ర ఉపముఖ్యమంత్రి అజిత్ పవార్ వెల్లడించారు. భవిష్యత్తులో పార్టీ గుర్తు పైనే అన్ని ఎన్నికల్లో పోటీ చేస్తామని స్పష్టం చేశారు. మంత్రిగా ప్రమాణ స్వీకారం అనంతరం అజిత్ మీడియాతో మాట్లాడారు. జాతీయ స్థాయిలో అన్ని అంశాలను పరిగణనలోకి తీసుకుని.. అభివృద్ధికి తోడ్పాటు అందించాలన్న లక్ష్యంతో అధికార పక్షంలో చేరినట్లు చెప్పారు. రాష్ట్రంలో ప్రభుత్వ ఏర్పాటుకు శివసేనతో కలిసి వెళ్లగలిగితే.. బీజేపీతో ఎందుకు వెళ్లకూడదని ఈ సందర్భంగా ప్రశ్నించారు. రానున్న లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీతో కలిసి పోటీ చేస్తామన్నారు. అసెంబ్లీలో ప్రతిపక్ష నేత పదవికి శుక్రవారమే రాజీనామా చేసినట్లు వెల్లడించారు.

ఎన్సీపీ కీలక నేతగా ఉన్న అజిత్ పవార్ 2019 మహారాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల తర్వాత భాజపాతో చేతులు కలిపారు. దేవేంద్ర ఫడణవీస్ సీఎంగా, అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా నవంబర్ 23న ఉదయాన్నే గవర్నర్ కార్యాలయంలో ప్రమాణస్వీకారం చేయడం అందరినీ షాక్కు గురిచేసిన విషయం తెలిసిందే. ఈ వ్యవహారం మహా రాష్ట్రరాజకీయాల్లో అప్పట్లో సంచలనంగా మారింది. ఆ తర్వాత కొద్ది రోజులకే ఆ ప్రభుత్వం కుప్పకూలింది. ఈ క్రమంలో విపక్ష నేతగా ఉన్న అజిత్ అనూహ్య నిర్ణయంతో ప్రభుత్వానికి మద్దతు తెలపడం విశేషం. మహారాష్ట్ర అసెంబ్లీలో ఎన్సీపీకి ప్రస్తుతం 53మంది సభ్యులున్నారు. వారిలో దాదాపు 30 మంది అజిత్ పవార్కు మద్దతు తెలుపుతున్నట్లు సమాచారం.

వారిద్దరూ వెళ్లిపోవడం బాధగా ఉంది..

- అయినా పర్వాలేదు పార్టీని పునర్నిర్మిస్తా..
- 1980లో కూడా ఇలాగే 58 మంది ఎమ్మెల్యేలు ఉన్న మా పార్టీకి కొంతమంది వెన్నుపోటు పొడిచారు
- ఆరోజు నాతో ఆరుగురు మాత్రమే మిగిలినప్పుడు కూడా నేను భయపడకుండా మళ్ళీ పార్టీని యథాస్థితికి తీసుకొచ్చా : శరద్ పవార్

ముంబై, జూలై 2: ఇంతకాలం నమ్మిన బంటుగా ఉన్న అజిత్ పవార్ మరోసారి ప్లేటు ఫిరాయించడంతో ఆత్మరక్షణలో పడింది ఎన్సీపీ నాయకత్వం. ఎన్సీపీలో ఎటువంటి చీలిక లేదంటూనే అజిత్ పవార్ ప్రఫుల్ పటేల్ వంటి కీలక నాయకులతో వెళ్లి షిండే ప్రభుత్వంలో చేరడంపై శరద్ పవార్ తీవ్రస్థాయిలో స్పందించారు. ఇలాంటివి నా రాజకీయ జీవితంలో చాలా చూశానని పార్టీ వ్యతిరేక చర్యలకు పాల్పడిన వారిని విడిచిపెట్టే ప్రసక్తే లేదని హెచ్చరించారు. రెండు రోజుల క్రితమే ప్రతిపక్ష నాయకుడి పదవికి రాజీనామా చేసిన అజిత్ పవార్ ఆదివారం 40 మంది ఎమ్మెల్యేలతో షిండే ప్రభుత్వానికి మద్దతు తెలిపి డిప్యూటీ సీఎంగా ప్రమాణ స్వీకారం కూడా చేశారు. దీంతో హుటాహుటిన ఒకచోట చేరిన ఎన్సీపీ వర్గాలు ప్రెస్ మీట్ నిర్వహించి పార్టీ ధిక్కరణకు పాల్పడినవారిపై కఠిన చర్యలు తప్పవని అన్నారు. నాకు ఇలాంటివి కొత్తేమీ కాదు. 1980లో కూడా ఇలాగే 58 మంది ఎమ్మెల్యేలు ఉన్న మా పార్టీకి కొంతమంది వెన్నుపోటు పొడిచారు. ఆరోజు నాతో ఆరుగురు మాత్రమే మిగిలినప్పుడు కూడా నేను భయపడకుండా మళ్ళీ పార్టీని యథాస్థితికి తీసుకొచ్చాను. అప్పుడు నన్ను విడిచి వెళ్లిన వారంతా వారి నియోజకవర్గాల్లో ఓటమి పాలయ్యారని గుర్తు చేశారు. పార్టీ అభీష్టానికి వ్యతిరేకంగా వ్యవహరించిన ప్రతి ఒక్కరి పైనా కఠిన చర్యలు తీసుకుంటామని, పార్టీని కూడా పునర్నిర్మించుకుంటామని అన్నారు. పార్టీని విడిచి వెళ్లిన వారిలో కొంతమందిపై బీజేపీ ప్రభుత్వం అవినీతి ఆరోపణలు చేసిన నేపథ్యంలో ఈ నిర్ణయం తీసుకుని ఉంటారని ఆయన ఆరోపించారు. అయితే నాతో పాటు చాలాకాలం కలిసి పనిచేసి, నేను వర్కింగ్ ప్రెసిడెంట్లుగా నియమించిన ప్రఫుల్ పటేల్, సునీల్ తత్కరే కూడా వారితో వెళ్లడమే నన్ను కొంచెం బాధించిందని అన్నారు.

నేడు కేంద్ర మంత్రివర్గం భేటీ..

- మంత్రివర్గంలోకి ఫడణవీస్, పలువురు కీలక నేతలు..?
- ప్రధాని మోదీ అధ్యక్షతన జరగనున్న కేంద్ర కేబినెట్ భేటీపై ఆసక్తి నెలకొంది
- ప్రగతి మైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వన్‌షన్ సెంటర్‌లో కేబినెట్ సమావేశం

న్యూఢిల్లీ, జూలై 2: కేంద్ర మంత్రివర్గంలో త్వరలోనే కీలక మార్పులు చేసుకుంటాయనే వార్తలు వినిపిస్తున్నాయి. ముఖ్యంగా వచ్చే ఏడాదిలో జరిగే సార్వత్రిక ఎన్నికలతోపాటు పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలను దృష్టిలో ఉంచుకొని కేంద్ర కేబినెట్లో పలువురికి అవకాశం కల్పించనున్నారనే ఊహాగానాలు వెలువడుతున్నాయి. ఈ క్రమంలోనే సోమవారం ప్రధాని మోదీ అధ్యక్షతన జరగనున్న కేంద్ర కేబినెట్ భేటీపై ఆసక్తి నెలకొంది. ప్రగతి మైదాన్‌లో కొత్తగా నిర్మించిన కన్వెన్షన్ సెంటర్లో కేబినెట్ సమావేశం కానున్నట్లు సమాచారం. బీజేపీ సీనియర్ నేతలతో బుధవారం అర్ధరాత్రి ప్రధాని మోదీ తన నివాసంలో సుదీర్ఘ సమావేశం నిర్వహించారు. షా, నడ్డా, సంతోష్‌లు కొద్దిరోజులుగా విడతలవారీగా చర్చలు సాగిస్తూ వస్తున్నారు. జూన్ 28న ప్రత్యేకంగా సమావేశం కావడంతో కేబినెట్ విస్తరణపై కసరత్తు జరుగుతోందనే వార్తలు మొదలయ్యాయి. ఈ తరుణంలోనే మహారాష్ట్ర రాజకీయాల్లో కీలక పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఎన్సీపీ సీనియర్ నేత అజిత్ పవార్ నేతృత్వంలోని పలువురు ఎమ్మెల్యేలు మంత్రులుగా ప్రమాణ స్వీకారం చేశారు.

కేంద్రంలోకి ఫడణవీస్..?

ఎన్సీపీ ఎంపీ, కేంద్ర మాజీ మంత్రి ప్రఫుల్ పటేల్‌కు కేంద్ర కేబినెట్‌లో చోటు కల్పించవచ్చనే ఊహాగానాలు వస్తున్నాయి. మరోవైపు అజిత్ పవార్ ఉపముఖ్యమంత్రిగా ప్రమాణస్వీకారం చేయడంతో.. ప్రస్తుతం డిప్యూటీ సీఎంగా ఉన్న దేవేంద్ర ఫడణవీస్ను కేంద్ర మంత్రివర్గంలోకి తీసుకోవచ్చనే వార్తలు వినిపిస్తున్నాయి. వీరితోపాటు ఎన్డీఏ భాగస్వామ్య పక్షాలకు కేబినెట్లో మరింత అవకాశం కల్పించే అవకాశం ఉందని బీజేపీ వర్గాలు పేర్కొంటున్నాయి.

సాధారణ మంత్రివర్గ సమావేశాల్లో కేబినెట్ మంత్రులు పాల్గొంటారు. అవసరమైనప్పుడు స్వతంత్ర హోదాలో ఉన్న సహాయ మంత్రులూ పాలుపంచుకుంటుంటారు. సహాయ మంత్రులకు అందులో పాల్గొనే అవకాశం ఉండదు. కానీ మంత్రిమండలి సమావేశంలో మొత్తం మంత్రివర్గం పాల్గొననుంది. జులై 20నుంచి పార్లమెంట్ వర్షాకాల సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మరోవైపు వచ్చే ఏడాది సార్వత్రిక ఎన్నికలతోపాటు ఈ ఏడాది చివరలో పలు రాష్ట్రాల్లో అసెంబ్లీ ఎన్నికలు జరగనున్నాయి. ముఖ్యంగా రాజస్థాన్, ఛత్తీస్‌గఢ్, మధ్య ప్రదేశ్, తెలంగాణ, మిజోరాంలలో అసెంబ్లీ ఎన్నికలు జరగనుండగా.. మూడు రాష్ట్రాల్లో కాంగ్రెస్ నుంచి గట్టి పోటీ ఎదురుకానుంది. ఈ నేపథ్యంలో పలు అంశాలను దృష్టిలో ఉంచుకొని కేబినెట్లో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది.

మణిపుర్ హింసలో విదేశీ హస్తం

- సీఎం బీరేన్ సింగ్

ఇంఫాల్, జూలై 2: ఈశాన్య రాష్ట్రమైన మణిపుర్‌లో దాదాపు రెండు నెలల నుంచి చోటు చేసుకొంటున్న హింసలో విదేశీ శక్తుల హస్తం ఉందని ఆ రాష్ట్ర ముఖ్యమంత్రి బీరేన్ సింగ్ అనుమానం వ్యక్తం చేశారు. ఈ హింస మొత్తం ముందస్తు ప్రణాళికతో పక్కాగా అమలు చేసి ఉంటారని ఆరోపించారు. ఆయన ఓ ఆంగ్ల వార్తా సంస్థతో మాట్లాడుతూ ఈ మేరకు అనుమానం వ్యక్తం చేశారు. మయన్మార్‌తో మణిపుర్ సరిహద్దులు పంచుకొంటోంది. చైనా కూడా కేవలం 398 కిలోమీటర్ల దూరంలోనే ఉంది. ఈ సరిహద్దులు పూర్తిగా తెరిచే ఉంటున్నాయి. పహారా కూడా తక్కువే. వాస్తవానికి భద్రతా దళాలు అక్కడ ఉన్నా.. అంత సువిశాల ప్రదేశాన్ని పర్యవేక్షించడం సాధ్యంకాదు. ప్రస్తుతం జరుగుతున్న ఘర్షణల్లో ఏ విషయాన్నీ కొట్టిపారేయలేము.. అలాగని ఆమోదించలేము.. వీటిని చూస్తుంటే ముందస్తు ప్రణాళికలతో జరుగుతున్నట్లు అనిపిస్తోంది. వీటికి కారణం మాత్రం తెలియడంలేదు. ఇప్పటికే నా కుకీ సోదర సోదరీమణులతో ఫోన్లో మాట్లాడాను. జరిగిన దానికి క్షమించి.. వదిలేయాలని కోరాను'' అని బీరేన్ సింగ్ వెల్లడించారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ రాజకీయ అజెండాతోనే రాష్ట్రంలో పర్యటిస్తున్నారని బీరేన్ సింగ్ ఆరోపించారు. జాతుల మధ్య వైరంతో అట్టుడుకుతున్న ఈశాన్య రాష్ట్రం మణిపుర్‌లో శుక్రవారం నాటకీయ పరిణామాలు చోటుచేసుకొన్న విషయం తెలిసిందే. ఉద్రిక్త పరిస్థితులకు బాధ్యత వహిస్తూ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్.బీరేన్ సింగ్ రాజీనామా చేసేందుకు సిద్ధమయ్యారు. అయితే, ఈ నిర్ణయాన్ని మద్దతుదారులు తీవ్రంగా వ్యతిరేకించడంతో చివరి నిమిషంలో ఆయన మనసు మార్చుకున్నారు. ప్రస్తుత పరిస్థితుల దృష్ట్యా తాను రాజీనామా చేయడం లేదని బీరేన్ సింగ్ ట్విటర్ ద్వారా వెల్లడించారు.

ముగ్గురు మైతేయ్‌ల కాల్చివేత..

మణిపుర్‌లో హింస ఏమాత్రం ఆగడం లేదు. అర్ధరాత్రి జరిగిన హింసలో మైతేయ్ వర్గానికి చెందిన ముగ్గురిని కుకీ మిలిటెంట్లు కాల్చి చంపారు. ఈ ఘటన కుజూమా ఆదివాసీ గ్రామంలో చోటు చేసుకొంది. ఈ గ్రామం కుంబీ అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలోకి వస్తుంది. ఈ ఘటనలో మరణించిన వారి సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉంది. భారీ ఎత్తున పోలీసు బలగాలు ఇప్పటికే ఆ ప్రాంతానికి చేరుకొంటున్నాయి. మృతదేహాలను ఇంఫాల్ తీసుకొచ్చి ఆందోళన చేయాలని బాధితులు భావిస్తున్నారు. ఈ ఘటనతో ఆగ్రహానికి గురైన మైతేయ్లు డుంప్కీ కుకీ గ్రామాన్ని దహనం చేశారు.

ఇప్పుడు ట్రిపుల్ ఇంజిన్ సర్కార్.. : షిండే

ముంబయి, జూలై 2: మహారాష్ట్రలో అనూహ్య రాజకీయ పరిణామాలు చోటుచేసుకుంటున్నాయి. ఎన్సీపీ సీనియర్ నేత, మాజీ డిప్యూటీ సీఎం అజిత్ పవార్ ఈరోజు మధ్యాహ్నం ఎన్డీయే కూటమికి మద్దతు ప్రకటించడం రాజకీయ వర్గాల్లో ఒక్కసారిగా కలకలం రేపింది. రాజ్‌భవన్‌కు విచ్చేసిన వెంటనే అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా, చగన్ బుజ్బల్ సహా పలువురు నేతలు మంత్రులుగా ప్రమాణస్వీకారం చేయడం వంటి పరిణామాలు చకచకా జరిగిపోయాయి. ఎన్సీపీకి చెందిన అజిత్ పవార్ వర్గం తమ కూటమి (బీజేపీ, శివసేన)తో కలవడంపట్ల సీఎం ఏక్నాథ్ శిందే హర్షం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన ముంబయిలో మీడియాతో మాట్లాడుతూ.. ఇప్పుడు తమ ప్రభుత్వంలో ఒక సీఎం, ఇద్దరు డిప్యూటీ సీఎంలు ఉన్నారన్నారు. డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఇప్పుడు ట్రిపుల్ ఇంజిన్ సర్కార్ అయిందని వ్యాఖ్యానించారు. మహారాష్ట్ర అభివృద్ధి కోసం అజిత్ పవార్, ఆయన వర్గం నేతలకు స్వాగతమన్న షిండే .. అజిత్ పవార్ రాజకీయ అనుభవం మహారాష్ట్ర బలోపేతానికి మరింత దోహదపడుతుందన్నారు. కేబినెట్ సీట్ల పంపకాలపై చర్చించేందుకు తగిన సమయం ఉందన్న ఆయన.. మహారాష్ట్రను అభివృద్ధి చేసేందుకే తామంతా కలిశామన్నారు. లోక్‌సభ ఎన్నికల్లో నాలుగైదే సీట్లు వచ్చిన విపక్షాలకు ఈసారి ఆమాత్రం సీట్లు కూడా రావన్నారు. మరోవైపు, ఎన్సీపీ ఎమ్మెల్యేలందరూ తమకు మద్దతు ఇవ్వాలని నిర్ణయించుకున్నారంటూ మహారాష్ట్రమంత్రి సుధీర్ ముంగంటివార్ అన్నారు. మరోమంత్రి దీపక్ కేసర్కర్ మాట్లాడుతూ.. ''అజిత్ పవార్ ఈరోజు మాతో కలిశారు. ఆయన మంచి అడ్మినిస్ట్రేటర్. ఆయన మాతో కలుస్తారని నేను గతంలోనే చెపా. ఈరోజు చేరారు. మహారాష్ట్ర ప్రభుత్వం బాగా పనిచేస్తుంది'' అని వ్యాఖ్యానించారు. ఇదిలా ఉండగా.. ఎన్సీపీకి చెందిన 40 మంది ఎమ్మెల్యేలు తమ ప్రభుత్వానికి మద్దతు ఇస్తున్నట్టు బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడు చంద్రశేఖర్ బవాన్కులే అన్నారు.

త్వరలో మహారాష్ట్రకు కొత్త సీఎం

- సంజయ్ రౌత్ వ్యాఖ్యలు

ముంబయి, జూలై 2: ఎన్సీపీ నేత అజిత్ పవార్ వర్గం మహారాష్ట్రలోని ఎన్డీయే ప్రభుత్వంలో చేరడంపై శివసేన (యూబీటీ) సీనియర్ నేత సంజయ్ రౌత్ స్పందించారు. ఈ అనూహ్య పరిణామాన్ని ఏక్‌నాథ్ శిందే తన సీఎం పదవి కోల్పోవడానికి నాందిగా అభివర్ణించారు. త్వరలోనే మహారాష్ట్రకు కొత్త సీఎం వస్తారంటూ వ్యాఖ్యానించారు. ఈ పరిణామంపై ఎంపీ సంజయ్ రౌత్ స్పందిస్తూ.. అజిత్ పవార్ డిప్యూటీ సీఎంగా ప్రమాణం చేయడం ఏక్‌నాథ్ శిందే తన పదవిని కోల్పోయే ప్రక్రియ మొదలైనట్టే.. ఆయన వర్గం ఎమ్మెల్యేలు సభలో అనర్హతకు గురవుతారు. ఆ తర్వాత ప్రభుత్వానికి ఇబ్బందులు లేకుండా అజిత్ పవార్, ఎన్సీపీ ఎమ్మెల్యేలు ప్రభుత్వంలో చేరారు అని రౌత్ అన్నారు. ఈ పరిణామాన్ని ట్రిపుల్ ఇంజిన్ సర్కార్గా చూడరాదని.. రెండు ఇంజిన్లలో ఒకటి ఫెయిలవుతోందంటూ వ్యాఖ్యానించారు. అయితే, ఈ పరిణామం గురించి ఎన్సీపీ అధ్యక్షుడు శరద్‌పవార్ తెలుసా అని విలేకర్లు ఆయన్ను ప్రశ్నించగా.. ఆయనకు మొత్తం సమాచారం ఉందంటూ రౌత్ బదులిచ్చారు.

మణిపుర్ హింసలో చైనా హస్తం: సంజయ్ రౌత్

ఈశాన్య రాష్ట్రమైన మణిపుర్లో చెలరేగిన హింసలో చైనా హస్తం ఉందని శివసేన (యూబీటీ) నేత, ఎంపీ సంజయ్రౌత్ ఆరోపించారు. కేంద్ర ప్రభుత్వం దీనికి జవాబు చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు. కేంద్రం, మణిపుర్లో భాజపా ప్రభుత్వమే అధికారంలో ఉందని.. అలాంటి చోట్ల హింస చెలరేగిందంటే ఎవరు ప్లాన్ చేస్తారని నిలదీశారు. ''మణిపుర్ హింసలో చైనా హస్తం ఉంది. మీరు ఏమి చర్యలు తీసుకొన్నారు. దాదాపు 40 రోజులు దాటిపోయింది. హింస కొనసాగుతోంది. ప్రజలు ఇళ్లు వదిలి పారిపోయి పునరావాస కేంద్రాల్లో ఉంటున్నారు'' అని సంజయ్ రౌత్ పేర్కొన్నారు.

రాజ్యాధికారం దక్కేనా?

- బీసీలకు ప్రాధాన్యతనిస్తున్న పార్టీలు
- వైసిపి, టిడిపి, బిజెపి జిల్లా అధ్యక్షులుగా బీసీ నేతలు
- కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులుగా ఎస్సీ నేత
- ఎమ్మెల్యే టికెట్లు దక్కేది ఎవరికో

కర్నూలు, జులై 2, మనం బ్యూరో : రాష్ట్రంలో అధికారంలో ఉన్న వైయస్సార్సీపి ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీలకు ప్రాధాన్యత నిస్తుండడంతో ఇతర పార్టీలు కూడా అదే బాటలో పయనిస్తున్నాయి. తెలుగుదేశం పార్టీ బీసీలకు ప్రాధాన్యతరిస్తుందని పార్టీ ఆవిర్భావం నుంచి ప్రచారం చేస్తోంది. అయితే మంత్రి పదవులు కేటాయింపు విషయంలో, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో మాత్రం అగ్రకులాలకు ప్రాధాన్యత ఇస్తుందనే విమర్శలున్నాయి. అగ్రకులాలకు చెందిన వైఎస్ఆర్సిపి మాత్రం బీసీ, ఎస్సీ, ఎస్టీ మైనార్టీలకు అధిక ప్రాధాన్యతనిస్తూ ఆయా సామాజిక వర్గాలకు మంత్రి పదవులు స్థానిక సంస్థల పదవుల కేటాయింపుల్లో అగ్ర తాంబూలం వేసి ఆయా సామాజిక వర్గాలను ఆకట్టుకుంటుంది. తెలుగుదేశం పార్టీ కూడా అదే బాటలో పయనిస్తోంది. అందులో భాగంగానే ఉమ్మడి కర్నూలు జిల్లాలోని రెండు పార్లమెంటు స్థానాలలో బీసీ సామాజిక వరాలకు చెందిన యువ నాయకులకు పట్టం కడుతూ పార్టీ అధ్యక్ష పదవులను కేటాయించింది. కర్నూల్ పార్లమెంటు అధ్యక్షులుగా ఎమ్మెల్సీ, వాల్మీకి ఫెడరేషన్ మాజీ చైర్మన్ బిటి నాయుడు ను నియ మిస్తూ ఉత్తర్వులు జారీ చేయగా, నంద్యాల పార్లమెంటు టిడిపి అధ్యక్షులుగా జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లెల రాజశేఖర్ నియమిస్తూ పార్టీ అధిష్టాన వర్గం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో కర్నూలు జిల్లాలో అన్ని పార్టీలు అధ్యక్ష పదవులను బీసీ సామాజిక వర్గాలకు, దళితులకు కేటాయించినట్లు అయింది.ప్రస్తుతం వైఎస్ఆర్సిపి కర్నూల్ పార్లమెంట్ అధ్యక్షుగా వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన బీసీ నాయకులు కర్నూల్ మేయర్ బివై రామయ్య కొనసాగుతున్నారు. ఆయన నాయకత్వంలో ఉమ్మడి కర్నూలు జిల్లాలోని 14 అసెంబ్లీ నియోజకవర్గాలు, రెండు పార్లమెంటు స్థానాలలో వైఎస్ఆర్సిపి అభ్యర్థులు 2019 ఎన్నికల్లో విజయ బావుట ఎగరవేశారు. దీంతో తెలుగుదేశం పార్టీ కూడా వచ్చే ఎన్నికల్లో రెండు పార్లమెంటు స్థానాలు, 14 అసెంబ్లీ నియోజకవర్గాలలో విజయం సాధించే దిశగా కర్నూలు, నంద్యాల పార్లమెంటు అధ్యక్షులుగా బీటీ నాయుడు, మల్లె రాజశేఖర్ కు టిడిపి పార్టీ పగ్గాలను అప్పజెప్పింది. ఇలా ఉండగా దళిత సామాజిక వర్గానికి చెందిన మాజీ ఎమ్మెల్సీ సుధాకర్ బాబు జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులుగా పనిచేస్తున్నారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఓటింగ్ శాతాన్ని పెంచుకునే దిశగా ఆయన యువ నాయకులను పార్టీలోకి ఆహ్వానిస్తూ చురకైన పాత్ర వహిస్తున్నారు. ఇక కేంద్రంలో అధికారంలో ఉన్న భారతీయ జనతా పార్టీ కూడా బీసీ సామాజిక వర్గానికి చెందిన రామస్వామిని జిల్లా పార్టీ అధ్యక్షులుగా నియమించింది దీంతో జిల్లాలోని తెలుగుదేశం, వైఎస్ఆర్సిపి, భారతీయ జనతా పార్టీ, సిపిఐ బీసీ సామాజిక వర్గాలకు చెందిన నేతలకు జిల్లా పార్టీ పగ్గాలు అప్పజెప్పగా, కాంగ్రెస్ పార్టీ మాత్రం దళిత సామాజిక వర్గానికి పార్టీ బాధ్యతలు అప్పగించింది. జిల్లాలో బీసీ సామాజి వర్గానికి చెందిన ఓటర్లు అధికంగా ఉన్నారు.ఆయా వర్గాలు నాకట్టుకునేందుకు వివిధ పార్టీలు ఎత్తుగడతో బీసీ నాయకులకు జిల్లా పార్టీ అధ్యక్ష పదవులు కేటాయించినప్పటికీ ,ఎమ్మెల్యే టికెట్లు మాత్రం ఎవరికి కేటాయిస్తారు అన్నది ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. నంద్యాల జిల్లాలో బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ మంత్రి కేఈ ప్రభాకర్ డోన్ అసెంబ్లీ నుంచి పార్టీ టికెట్ కావాలని కోరుతున్నారు. అయితే ఈ నియోజకవర్గాన్ని ధర్మవరం సుబ్బారెడ్డికి కేటాయిస్తూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇటీవల బాదుడే బాదుడు కార్యక్రమంలో భాగంగా డోన్ నియోజకవర్గంలో జరిగిన బహిరంగ సభలో ప్రకటిం చారు. అయితే అదే సామాజిక వర్గానికి చెందిన మాజీ ఉప ముఖ్య మంత్రి కేఈ కృష్ణ మూర్తి వర్గానికి చెందిన జిల్లా పరిషత్ మాజీ చైర్మన్ మల్లెల రాజశేఖర్‌కు నంద్యాల జిల్లా టిడిపి అధ్యక్షులుగా బాధ్యతలు అప్పగించడం చర్చగా మారింది. నంద్యాల జిల్లాలో నందికొట్కూరు అసెంబ్లీ మినహా మిగిలిన ఆరు అసెంబ్లీ నియోజక వర్గాలు నంద్యాల పార్లమెంటు స్థానం నుంచి అగ్రవర్ణాలకు చెందిన అభ్యర్థులు వైసీపీ ఎమ్మెల్యేలు, ఎంపీగా కొనసాగుతున్నారు.

ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం నందికొట్కూరులో మాత్రం ఎస్సీ సామాజి వర్గానికి చెందిన ఆర్థర్ వైసీపీ ఎమ్మెల్యేగా కొనసాగుతున్నారు. ఇక కర్నూలు పార్లమెంట్లో ఆలూ రు అసెంబ్లీ నుంచి ఎన్నికైన బీసీ సామాజి వర్గానికి చెందిన గుమ్మనూరు జయరాం రాష్ట్ర క్యాబినెట్ మంత్రివర్గంలో ప్రాతినిధ్యం వహిస్తున్నారు. ఎస్సీ రిజర్వ్ నియోజకవర్గం కోడుమూరు అసెంబ్లీ నుంచి డాక్టర్ సుధాకర్, కర్నూలు అసెంబ్లీ నుంచి ముస్లిం మైనారిటీలకు చెందిన హఫీజ్ ఖాన్ వైసిపి అభ్యర్థిగా ప్రాతినిధ్య వహిస్తున్నారు. అలాగే కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థిగా బీసీ సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ సంజీవ్ కుమార్ వైసీపీ నుంచి ప్రాతినిధ్యం వహిస్తున్నారు. అంతేగాక వాల్మీకి సామాజిక వర్గానికి చెందిన డాక్టర్ మధుసూదన్ కు స్థానిక సంస్థల ఎమ్మెల్సీగా, అదే సామాజిక వర్గానికి చెందిన మద్దూర్ సుభాష్ చంద్రబోస్ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ గా వైసీపీలో కొనసాగు తున్నారు. జిల్లాకు చెందిన పలువురు నేతలకు వైఎస్ఆర్సిపి అధిక ప్రాధాన్యతనిస్తూ పార్టీ పదవులు కేటాయించడంతో ప్రతిపక్ష తెలుగుదేశం పార్టీ కూడా బీసీ ఎస్సీ ముస్లిం మైనారిటీలకు ప్రాధాన్యత ఇచ్చే దిశగా పావులు కదుపుతోంది. ముఖ్యంగా కర్నూల్ పార్లమెంటు పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలలో పత్తికొండ, మంత్రాలయం అసెంబ్లీ నియోజక వర్గాలు బీసీలకు ఎమ్మెల్యే టికెట్లు ఇవ్వాలని బీసీ నాయకులు కోరు తున్నారు. పత్తికొండ అసెంబ్లీ బీసీ సామాజిక వర్గానికి చెందిన మాజీ ఉప ముఖ్యమంత్రి కేఈ కృష్ణమూర్తి తనయుడు కేఈ శ్యాంబాబు నియోజకవర్గ ఇన్చార్జిగా కొనసాగుతున్నారు. వచ్చే ఎన్నికల్లో ఆయనకే టిడిపి టికెట్ దక్కి అవకాశాలు ఉన్నాయి. ఇక మంత్రాలయం అసెంబ్లీ నియోజవర్గం నుంచి బీసీ సామాజిక వర్గానికి చెందిన వాల్మీకులకు టిడిపి టికెట్ ఇవ్వాలని పలువురు వాల్మీకి నేతలు కోరుతున్నారు. అలాగే కర్నూలు జిల్లాలోని ఆదోని అసెంబ్లీ గాని, నంద్యాల అసెంబ్లీ గాని ముస్లిం మైనార్టీలకు టిడిపి టికెట్ ఇవ్వాలని ఆయా సామాజిక వర్గం పట్టుబడుతోంది పార్టీ జిల్లా అధ్యక్షులుగా కొనసాగుతున్న బీసీ నాయకులు బీటీ నాయుడు, మల్లెల రాజశేఖర్ ఏ మేరకు బీసీలకు ముస్లిం మైనారిటీలకు న్యాయం చేస్తారన్నది వేచి చూడాల్సి ఉంది.

నేడు టీడీపీ జిల్లా నూతన అధ్యక్షుడు బిటి నాయుడు ప్రమాణ స్వీకారం

- పార్టీలో గ్రూపు తగాదాలు పరిష్కారమయ్యేనా

కర్నూలు, జూలై 02, మనం బ్యూరో : తెలుగుదేశం పార్టీ నూతన జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడు సోమవారం పార్టీ బాధ్యతలు స్వీకరించనున్నారు. కర్నూల్ నగరంలోని దేవి ఫంక్షన్ హాల్ లో జరిగే జిల్లా టిడిపి విస్తత సమా వేశంలో ఆయన ప్రమాణస్వీకారం చేయనున్నారు. కాగా జిల్లా అధ్యక్షుడిగా బీటి నాయుడు బాధ్యతలు చేపట్టిన తర్వాత పలు సమస్యలను పరిష్కరించాల్సి ఉంది ప్రధానంగా కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఆలూరు, ఆదోని, మంత్రాలయం, కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ నేతల మధ్య గత కొంత కాలంగా గ్రూపు తగాదాలు కొనసాగుతున్నాయి. ఇటీవల తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పాదయాత్ర సందర్భంగా గ్రూపుతా గాధలు బహిర్గతం కావడం తెలిసిందే. జిల్లాలో నారా లోకేష్ పాదయాత్ర ముగిసిన తర్వాత జిల్లా పార్టీ అభివద్ధికి తీసుకోవలసిన చర్యలు నిమిత్తం అధిష్టానం నూతన వ్యూహాలను రూపొందించారు. ప్రధానంగా టిడిపి గ్రూపు తగాదాల కారణంగా పార్టీకి తీవ్ర నష్టం కలిగే ప్రమాదం ఉందని భావించిన అధిష్టాన వర్గం, జిల్లా అధ్యక్ష బాధ్యతను ఎమ్మెల్సీ బీటీ నాయుడుకు అప్పగించింది. ఆలూరు ఆదోని, మంత్రాలయం కోడుమూరు అసెంబ్లీ నియోజకవర్గాలలో తెలుగుదేశం పార్టీ టికెట్లు ఆశిస్తున్న వారి సంఖ్య అధికంగా ఉంది. ఈ సమస్యను పరిష్కరించే దిశగా నూతన టిడిపి జిల్లా అధ్యక్షులు చర్యలు చేపట్టాల్సి ఉంది. ఈ సమస్యను నూతన టిడిపి జిల్లా అధ్యక్షుడు బిటి నాయుడు ఎలా పరిష్కరిస్తారు. వచ్చే ఏడాది జరగనున్న అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలో తెలుగుదేశం పార్టీకి ఏ మేరకు పూర్వ వైభవము లభిస్తుంది అన్నది ప్రస్తుతం ప్రధాన చర్చనీయాంశంగా మారింది. ప్రస్తుతం కర్నూల్ పార్లమెంట్ పరిధిలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, కర్నూలు పార్లమెంటు వైఎస్ఆర్సిపి అభ్యర్థుల ప్రాతినిధ్యంలో ఉన్నాయి. 2014 అసెంబ్లీ ఎన్నికల్లో జిల్లాలోని ఎమ్మిగనూరు అసెంబ్లీ నియోజవర్గం నుంచి బివి జయ నాగేశ్వర్ రెడ్డి, పత్తికొండ అసెంబ్లీ నియోజకవర్గం నుంచి సీనియర్ టిడిపి నాయకులు కేఈ కృష్ణమూర్తి విజయం సాధించి టిడిపి పరువు నిలబెట్టారు. వచ్చే ఎన్నికల్లో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాలు, కర్నూలు పార్లమెంట్లో విజయం సాధించి తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు నాయుడుకు గిఫ్ట్‌గా అందజేస్తామన్న జిల్లా టిడిపి నాయకుల కోరిక ఏ మేరకు ఫలిస్తుందో వేచి చూడాల్సి ఉంది.

వైద్యుల రక్షణ చట్టాన్ని కఠిన తరం చేయాలి

నంద్యాల ప్రతినిధి, జూలై 02, మనం న్యూస్ : ఐఎంఏ నంద్యాల ఆధ్వర్యంలో భారతరత్న డాక్టర్ బి.సి.రాయ్ జన్మదినోత్సవం సందర్భంగా శనివారం సాయంత్రం స్థానిక సూరజ్ గ్రాండ్ టెల్ సమావేశ మందిరంలో జాతీయ వైద్యుల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. వైద్యుల రక్షణ చట్టాన్ని రాష్ట్రంలో మరింత కఠిన తరం చేయాల్సిన అవసరం ఉందని అదే విధంగా జాతీయస్థాయిలో కూడా వైద్య రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని రాష్ట్ర ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రవి కష్ణ అన్నారు.నంద్యాల ఐఎంఏ అధ్యక్షులు డాక్టర్ జఫరుల్లా అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఐఎంఏ ప్రెసిడెంట్ డాక్టర్ రవి కష్ణ , రాష్ట్ర ఐఎంఏ ప్రధాన కార్యదర్శి ఫణి ధర్, ఐఎంఎ రాష్ట్ర ఫైనాన్స్ కార్యదర్శి డాక్టర్ రవీంద్రనాథ్ ముఖ్య అతిథులుగా పాల్గొని జ్యోతి ప్రజ్వలన చేసి ఉత్సవాలను ప్రారంభించారు. డాక్టర్ బి. సి.రాయ్ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రాష్ట్ర శాఖ తరపున ఐఎంఏ వైద్యుల దినోత్సవ పురస్కారాలను డాక్టర్ భక్తవత్సల రెడ్డి, డాక్టర్ సుమిత్రమ్మలకు రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ రవి కష్ణ నంద్యాల శాఖ వైద్యుల దినోత్సవ పురస్కారాలను డాక్టర్ సాయి కష్ణ, డాక్టర్ హరిత, డాక్టర్ అరుణకుమారి ,డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ చంద్రకళ, రాష్ట్ర ఐఎమ్ఏ అధ్యక్షులు డాక్టర్ రవి కష్ణ దంపతులను, ఐఎంఎ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఫణి ధర్, రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి డాక్టర్ రవీంద్రనాథ్ లను ఈ సందర్భంగా నంద్యాల వైద్యుల సంఘం అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ కె.ఈ.పి.వి. రాజశేఖర్ రచించి రూపొందించిన డాక్టర్ బిసి రాయ్ గీతాన్ని ఆవిష్క రించారు. గీతాన్ని రూపొందించిన డాక్టర్ రాజశేఖర్ ను సత్కరించారు. ఈ సందర్భంగా డాక్టర్ రవి కష్ణ మాట్లాడుతూ ఐఎంఏ దేశంలో 1928లో ప్రారంభించబడిందని ఇప్పుడు 35 రాష్ట్రాలు కేంద్ర పాలిత ప్రాంతాలలో 1750 బ్రాంచీలలో నాలుగు లక్షల మంది సభ్యులతో ప్రపంచంలో అతిపెద్ద వత్తి స్వచ్ఛంద సంస్థ ఐఎంఏ అని అన్నారు. దేశంలో ప్రజల ఆరోగ్యాన్ని కాపాడడానికి, వైద్యుల నిరంతర వైద్య విద్యని ప్రోత్సహించడానికి కషి చేస్తున్నదని చెప్పారు. ప్రస్తుతం ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో 100 బ్రాంచ్‌లలో ఇరవై వేల మంది అటు ప్రభుత్వ రంగంలో, ప్రైవేటు రంగంలో ఐఎంఏ సభ్యులు ప్రజలకు వైద్య సేవలు అందిస్తున్నారని, వీరి సమస్యల పరిష్కారం కోసం ఐఎంఏ నిరంతరం పని చేస్తుందని అన్నారు. డాక్టర్ ఫణి ధర్, డాక్టర్ రవీంద్రనాథ్ మాట్లాడుతూ వైద్యులపై ఆసుపత్రులపై దాడులకు పాల్పడడం సరైన విధానం కాదన్నారు. వైద్యుల రక్షణ చట్టాన్ని రాష్ట్రంలో మరింత కఠిన తరం చేయాల్సిన అవసరం ఉందని అదేవిధంగా జాతీయస్థాయిలో కూడా వైద్య రక్షణ చట్టం తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. జాతీయ వైద్యుల దినోత్సవాన్ని పురస్కరించుకొని వైద్యులకు, వైద్యుల కుటుంబ సభ్యులకు నిర్వహించిన వివిధ క్రీడా పోటీల విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన సాంస్కతిక ప్రదర్శనలు విశేషంగా ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో ఐఎంఏ రాష్ట్ర వర్కింగ్ కమిటీ సభ్యులు డాక్టర్ మధుసూదన్ రెడ్డి, రాష్ట్ర సంయుక్త కార్యదర్శి డాక్టర్ విజయభాస్కర్ రెడ్డి, ఈ సమావేశంలో నంద్యాల ఐఎంఏ కార్యదర్శి డాక్టర్ చంద్రశేఖర్, ,నంద్యాల శాఖ కోశాధికారి డాక్టర్ పనిల్, మహిళా విభాగ నాయకులు డాక్టర్ నర్మదా, డాక్టర్ వసుధ, డాక్టర్ నాగమణి, డాక్టర్ లక్ష్మీ సౌజన్య, డాక్టర్ హరిత, అధిక సంఖ్యలో వైద్యులు కుటుంబ సభ్యులతో పాల్గొన్నారు.

వరుణుడి కోసం ప్రత్యేక పూజలు

ఆదోని, జూలై 02, మనం న్యూస్ : ఈ ఏడాది ఖరీఫ్ సీజన్ ఆరంభమై రోజులు గడుస్తున్నప్పటికీ వరుణ దేవుడు కరుణించకపోవడంతో వివిధ గ్రామాల్లో వెలిసిన దేవాలయాల్లో దేవుళ్ళ విగ్రహాలకు రైతులు భజనలు, జలాభిషేకం, పాలాభిషేకాలు పలు ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నరు. వర్ణదేవుడు కరుణించవయ్యా అంటూ అల్కూరి మఠం మహర్షి విజయ్ కుమార్ స్వామి తండ్రి కీర్తిశేషులు మఠం సిద్ధ లింగయ్య స్వామినీ స్మరిస్తూ ఈనెల 15న సంతపేటలో వెలసిన శ్రీ నాగలింగేశ్వరుడికి రుద్రాభిషేకం, సహస్ర ఘటికాభిషేకం నిర్వహిస్తున్నట్లు మహర్షి విజయ్ కుమార్ స్వామీ ఆదివారం ప్రకటన ద్వారా తెలిపారు. అదే రోజు పేట వీరభద్ర స్వామికి, జగద్గురువులు,ఆదిగురువులు, శ్రీ రేణుక చార్యుల పంచలోహ విగ్రహానికి పంజాబ్రుతాభిషేకం వంటి ప్రత్యేక పూజలు నిర్వహిస్తున్నట్లు చెప్పుకొచ్చారు.శోభకత నామ సంవత్సర, ఆషాడ మాసం,ఉత్తరాయణం బహుళ త్రాయోదశి (శనిత్రయోదశి) మాస్ శివరాత్రి రోజు మగ శిరా నక్షత్ర ప్రయుక్త శుభ సమయం మధ్యాహ్నం గం,,3:10లకు రుద్రాభిషేకం, సహస్ర ఘటికాభిషేకం, మహా మంగళహారతి నిర్వ హించడం జరుగుతుందని,శివుడికి జలదార సమర్పించే వారు పెద్ద సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

నేడు టీడీపీ విస్తృత స్థాయి సమావేశం

కర్నూలు, జులై 02, మనం బ్యూరో : తెలుగుదేశం పార్టీ జిల్లా విస్తతస్థాయి సమావేశం సోమవారం ఉదయం కర్నూలు నగరంలోని దేవి ఫంక్షన్ హాల్ లో జరగనుంది. ఉదయం 10 గంటలకు జరిగే ఈ సమావేశానికి జిల్లాలోని టిడిపి ఇన్చార్జీలు, మాజీ మంత్రులు, మాజీ శాసనసభ్యులు ,పార్టీ నాయకులు, పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు అభిమా నులు తదితరులు పాల్గొననున్నారు. ఈ సందర్భంగా తెలుగుదేశం పార్టీ ఇటీవల నిర్వహించిన మహానాడు కార్యక్రమంలో తీర్మానించిన అంశాలను వివరించనున్నట్లు తెలుగుదేశం పార్టీ కర్నూల్ పార్లమెంటు నూతన అధ్యక్షులు బిటి నాయుడు తెలిపారు.ఆదివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మహానాడు కార్యక్రమంలో తీర్మానించిన అంశాల ను జిల్లా ప్రజలకు వివరించనున్నట్లు తెలిపారు. ప్రధానంగా మహిళలకు ఉచిత బస్సు సౌకర్యాలు, 18 సంవత్సరాల వయసు మహిళలకు నెలకు 1500 రూపాయలు, ప్రతి కుటుంబానికి సంవత్సరానికి మూడు సిలిండర్లు ఉచితం, విద్యార్థులకు అమ్మకు వందనం పథకం కింద సంవత్సరానికి 15 వేల రూపాయలు, నిరుద్యోగ యువకులకు నెలకు 3000 రూపాయలు, రాష్ట్రంలో 20 లక్షల ఉద్యోగాల భర్తీ, బీసీ చట్టం, మహిళల చట్టాలు, తదితర పథకాల గురించి జిల్లా ప్రజలకు వివరించనున్నట్లు బీటీ నాయుడు తెలిపారు. విలేకరుల సమావేశంలో టిడిపి నాయకులు ఆకే పోగు ప్రభాకర్, పోతురాజు రవి కుమార్, సత్రం రామకష్ణ, జేమ్స్ తదితరులు పాల్గొన్నారు.

మోదీ తొమ్మిదేళ్ల పాలనలో ౯౦ ఏళ్లు అభివృద్ధిలో వెనక్కి వెళ్లింది

నంద్యాల ప్రతినిధి, జూలై 02, మనం న్యూస్ : దేశ ప్రధాని నరేంద్ర మోడీ తొమ్మిదేళ్ల పాలనలో దేశం 90 సంవత్సరాలు వెనక్కి వెళ్లిందని, జగన్మోహన్ రెడ్డి నాలుగు వేళ్ళ పాలనాలలో అభివద్ధిలో40 ఏళ్లు తిరోగమన దశలో పయనిస్తుందని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జ.లక్ష్మీ నరసింహ యాదవ్ విలేకరులతో అన్నారు. ఆదివారం నంద్యాల రాజీవ్ గాంధీ భవనంలో నంద్యాల నియోజకవర్గ నాయకుల సమీక్ష సమావేశం లో లక్ష్మీ నరసింహ యాదవ్ మాట్లాడుతూ మోడీ, జగన్ తమ స్వార్థ రాజకీయాలతో ఈ దేశానికి, ఈ రాష్ట్రానికి తీవ్రమైన అన్యాయం చేస్తున్నారని ధ్వజమెత్తారు. మోడీ 9 ఏళ్ల పాలన అహంకార, అవినీతి, విద్వేషపూరిత పాలనకు నిదర్శనమని, జగన్ 4 ఏళ్ళ్ పాలన విధ్వంస వినాసకార ,అవినీతి పాలనకు పరాకాష్ట అని ఆయన తీవ్రంగా విమర్శించారు. మోడీ, జగన్‌ల పాలలో దేశం, రాష్ట్రం అన్ని రంగాలలో పూర్తిగా వెనకబడిపోయిందని, అన్ని వ్యవస్థలు నాశనమైనాయని, రైతులు, యువకులు, కార్మికులు, మహిళలు, బీసీలు, మైనార్టీలు, దళితులు, గిరిజనులు, ఆదివాసీలు వెనుకబడిన వర్గాలు వీరి పాలనలో అణిచివేతకు గురయ్యారని, పాలన వ్యవస్థలన్నీ బ్రష్టు పట్టిపోయాయని లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. మోడీ" అచ్చేదిన్" పేరుతో పాలన సాగించి దేశాన్ని "సచ్చేదిగా "మార్చారని, విద్వేషపూరిత పాలన వల్లే దేశంలో అనేక ప్రాంతాల్లో మతకల్లోలు సష్టించి వందలాది మంది ప్రాణాలు బలిగొన్నారని, మణిపూర్ రాష్ట్రం లో జరుగుతున్నటువంటి ఘటన లే ! ఇందుకు నిదర్శనం అని ఆయన అన్నారు. మోడీ దేశాన్ని తన మిత్రులకు అమ్మేస్తున్నారని, ఆదానీ అంబానీలు రోజు రోజుకి ధనవంతులవుతా ఉంటే! పేదల నిరుపేదలుగా మారుతున్నారని ఆయన అన్నారు.రాష్ట్రంలో జగన్మోహన్ రెడ్డి సంక్షేమం పేరుతో రాష్ట్రాన్ని సంక్షోభంలోకి నెట్టడని,10 లక్షల కోట్లు అప్పులు చేసి రాష్ట్ర నీ అప్పుల కుప్పగా మార్చిన ఘనత జగన్ కే దక్కిందని, రాష్ట్రంలోని ఐదు కోట్ల మంది ప్రజలపై ఒక్కొక్కరి మీద 2.40 లక్షల రూపాయల అప్పు భారం మోపి నారని లక్ష్మి నరసింహ యాదవ్ విమర్శించారు. నంద్యాల పార్లమెంటు పరిధిలో కానీ నంద్యాల నియోజకవర్గంలో కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు చేసిన అభివద్ధి తప్ప, జగన్ ప్రభుత్వం లో గత ప్రభుత్వంలో ఏ ఒక్క అభివద్ధి జరగలేదని కమిషన్లకు వారి యొక్క సొంత ప్రయోజనాలకు మాత్రమే ప్రజా ప్రతినిధులు పనిచేస్తున్నారు. తప్ప నంద్యాల పార్లమెంటు అభివద్ధికి ఏమాత్రం పాట పాడడం లేదని విమర్శించారు. ఆరు సూత్రాల పథకం ద్వారా రానున్న సార్వత్రిక ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ విజయం సాధిస్తుందని, రాష్ట్రానికి ప్రత్యేక దా, విభజన హామీల అమలు ఒక కాంగ్రెస్ పార్టీ వల్లనే సాధ్యమని కాంగ్రెస్ నంద్యాల పార్లమెంట్ జిల్లా డిసిసి అధ్యక్షులు జ. లక్ష్మీ నరసింహ యాదవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో నంద్యాల పట్టణ అధ్యక్షులు దాసరి చింతల్లయ, జిల్లా ఉపాధ్యక్షుడు షేక్ అబ్దుల్లా , నంద్యాల నియోజకవర్గం కో ఆర్డినేషన్ సబ్యులు ఫరూఖ్, రాష్ట్ర అధికార ప్రతినిధి ఉకొట్టు వాసు, కాంగ్రెస్ పార్టీ మైనార్టీ జిల్లా అధ్యక్షులు పఠాన్ హబైబ్ ఖాన్ , యస్సి సెల్ అద్యక్షులు నాగాలింగం, బీసీ సెల్ అద్యక్షులు సంపంగి రామకష్ణ, యూత్ కాంగ్రెస్ జిల్లా అద్యక్షులు సికందర్ భట్, రాష్ట్ర యస్సి సెల్ కన్వీనర్ కరాటే బాలకష్ణ, సేవాదళ్ మహిళ నాయకురాలు జయలక్ష్మి, టౌన్ ఉపాధ్యక్షులు ఆనందరావు, చబొలు సలాం, బాషా, మస్తాన్, శివారెడ్డి ,రఫీ, మహిళ నాయకులు వైషలిని, సరిత, ప్రియాంక, సునీత, మిగతా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రకతి వ్యవసాయం సాగు రైతులకు లాభాదాయకం

వెల్దుర్తి, జులై 02, (మనం న్యూస్) : వెల్దుర్తి మండలపరిధిలోని కలుగొట్ల గ్రామంలో ప్రకతి వ్యవసాయం సాగు చేయడం వలన రైతులకు పెట్టుబడి ఖర్చు తగ్గుతుందని వ్యవసాయం లాభదాయకంగా ఉంటు భూమి సురక్షంగా ఉంటుందని సబ్ డివిజన్ యాంకర్ షేక్ మాబువలి రైతులకు తెలిపారు. కలుగొట్ల గ్రామంలో సెంటర్లో రైతులకు బీజామతం తయారీపై అవగాహన చేసారు. బీజామతంతో విత్తనాలను శుద్ధి చేసి పొలంలో వెతుక్కోవడం వలన విత్తనం నుంచి సంక్రమించే రోగాలను అరి కట్టుతుంద విత్తనాలను బీజామతంతో కలిపిన తర్వాత నీడలో ఆరబెట్టాలి అనంతరం విత్తు కోవాలన్నారు. మిరప, ఉల్లి, టమోటానార్లను బీజామతంతో నారు శుద్ధిచేసి నాటుకోవాలని తెలిపారు. ఇలా చేయడం వలన వేరు ద్వారా సంక్రమించే రోగాలను అరికట్టుతుందని పేర్కొన్నారు. మొక్క ఆరోగ్యకరంగా ఉంటు తక్కువ ఖర్చుతో ఈ బీజామతాన్ని తయారు చేసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రకతి వ్యవసాయ సిబ్బంది యం.టి వెంకటేశ్వర్లు ఎల్ 2 పరమేశ్వరుడు ఐసిఆర్‌పిలు పార్వతమ్మ, రామచంద్రుడు, రైతులు కే.వేణుగోపాలు కె.ఈశ్వరయ్య కె.మధు రామకష్ణుడు, రైతులు పాల్గొన్నారు.

సిఐటియు, రెడ్ క్రాస్ సహకారంతో రక్తదాన శిబిరం

నంద్యాల ప్రతినిధి, జూలై 02, మనం న్యూస్ : నంద్యాల జిల్లా కేంద్రంలోని ఎన్జీవో కాలనీ గల ఎన్జీవో కాలనీలో గల సిపిఎం పార్టీ ఆఫీసు నందు సిఐటియు రాష్ట్ర మాజీ వ్యవస్థాపక అధ్యక్షులు కామ్రేడ్ పర్సా సత్యనారాయణ శత జయంతి ఉత్సవాల సందర్భంగా సిఐటియు ఆధ్వర్యంలో ఇండియన్ రెడ్ క్రాస్ సొసైటీ నంద్యాల జిల్లా వారి సహకారంతో స్వచ్ఛంద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ శిబిరంలో ముఖ్య అతిథులుగా సిపిఎం పార్టీ, సిఐటియు నాయకులు రమేష్ కుమార్, మద్దులు, నాగరాజు, దర్శనం లక్ష్మణ్, గౌస్, నరసింహ నంద్యాల ప్రభుత్వాసుపత్రి బ్లడ్ బ్యాంక్ మెడికల్ ఆఫీసర్ డాక్టర్ లింగ

కళాకారుల సమస్యలను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

- ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా సమితి
- ప్రభుత్వ సాంస్కృతిక విధానాలను అమలు చేయాకపోతే ఉద్యమిస్తాం

నంద్యాల, జూలై 02, మనం న్యూస్ : నంద్యాల జిల్లా సిపిఐ కార్యాలయంలో జరిగిన ఆంధ్రప్రదేశ్ ప్రజా నాట్యమండలి నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమావేశంలో ప్రభుత్వాన్ని హెచ్చరించిన ఆంధ్ర ప్రదేశ్ ప్రజారాజ్యం ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, ఆంధ్ర ప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా జనరల్ బాడీ సమా వేశంలో ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించిన ఆంధ్రప్రదేశ్ ప్రజా నాటటు వంటి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెంచలయ్య, ఈ జనరల్ బాడీ సమా వేశానికి ఆంధ్రప్రదేశ్ ప్రజానాట్యమండలి నంద్యాల జిల్లా అధ్యక్షుడు వాసు అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో నంద్యాల జిల్లా కార్య దర్శి శివయ్య నంద్యాల జిల్లా భవిష్యత్తు కార్యాచరణ గురించి మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొని సిపిఐ జిల్లా సహాయ బాబా ఫకద్దీన్, జిల్లా కార్యదర్శి ధనుంజయుడు పాల్గొని ప్రసంగించారు. ఈ జనరల్ బాడీ సమావేశంలో నంద్యాల జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రజానాట్యమండలి కళాకారులు పాల్గొన్నారు.

అర్హతలు లేని వారితో విక్రయాలు

- రైతులను మోసం చేస్తున్న సిడ్స్, ఫెస్టిసైడ్స్ దుకాణాలు : సీపీఐ

జూపాడుబంగ్లా, జులై 02, (మనం న్యూస్): మండలంలో ఉన్న సీడ్స్ అండ్ పెస్టిసైడ్స్ షాపులలో అర్హతలు లేని వారిని పెట్టి విక్రయాలు చేసు న్నారని డబల్ రసీదు పుస్తకాలతో రైతులను మోసం చేస్తున్నారని, లక్షల్లో విత్తనాలు అనుమతులు లేకుండా విక్రయాలు జరుగు తున్నాయని, బయో మందుల ప్రభావం ఉందని తక్షణమే విజి లెన్స్ అధికారులు జుపాడు బంగ్లా మండలంలోని బన్నూర్, తుడి చేర్ల, పారు మాంచల, తంగేడంచ, తరిగోపుల గ్రామాల్లో ఉన్న షాపు లపై విజిలెన్స్ దాడులు నిర్వహించి సీజ్ చేయాలని సిపిఐ జిల్లా నాయ కులు ఎం రమేష్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.. ఆదివారం స్థానిక సిపిఐ కార్యాలయంలో వారు మాట్లాడుతూ గతంలో మండల కేంద్రంలో ఒక గ్రామంలో రెండు రసీదు పుస్తకాలతో చక్ర వడ్డీల పేరుతో రైతులను ముక్కు పిండి వసూలు చేశారని, అదే తీరుగా గ్రామాల్లో అనుమతులు లేకుండా విత్తనాలు విక్ర యిస్తు న్నారని షాపు లలో చదువు కనీస విద్యా ర్హత లేకున్నా విత్తనాలు పురుగుమందులు రైతులకు అమ్ముతున్నారని, దీని వల్ల రైతులు తీవ్రంగా నష్టపోతు న్నారని తక్షణమే బయో మందు లను, నకిలీ విత్తనాలను అరికట్టి షాపులపై ఉన్న రసీదులను క్షుణ్ణంగా పరిశీలించాలని వారు డిమాండ్ చేశారు. ఇప్పుడు అధికారులు మేల్కొన కపోతే రైతులు నష్టపోయే ప్రమాదం ఉందన్నారు. లేని పక్షంలో జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు నరసింహ, మధు, వైద్యుద్దీన్బా, షా తదితరులు పాల్గొన్నారు.

కార్మిక ప్రజావ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలకు సిద్ధం కావాలి

కర్నూలు సిటీ, జూన్ 2, మనం న్యూస్ : కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న కార్మిక ప్రజా వ్యతిరేక విధానాలకు వ్యతిరేకంగా కార్మికుల పోరాటాలకు సిద్ధం కావాలని సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు గౌస్ దేశాయ్ జిల్లా అధ్యక్షులు జిల్లా ప్రధాన కార్యదర్శి ఎండి అంజిబాబు. కార్మికులకు పిలుపునిచ్చారు సిఐటియు జిల్లా అధ్యక్షులు పిఎస్ రాధాకష్ణ అధ్యక్షతన జరిగిన సిఐటియు జిల్లా కమిటీ సమావేశంలో వారు మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు కార్మిక వ్యతిరేక విధానాల అవలంబిస్తున్నాయని విమర్శించారు. కాంట్రాక్ట్ కార్మికులను రెగ్యులర్ చేస్తానని హామీ ఇచ్చిన ప్రభుత్వ అధినేతలు రెగ్యులర్ చేయకుండా కాంట్రాక్ట్ కార్మికులను మోసం చేస్తున్నారని విమర్శించారు కనీస వేతనం అమలు చేస్తామని సమాన పనికి సమాన వేతనం ఇస్తామని చెప్పినటువంటి నేతలు హామీలను బుట్ట దాఖలు చేస్తున్నారని విమర్శించారురోజురోజుకీ ప్రజలపై ధారాలు వేస్తూ ప్రజల నడ్డి పిరుస్తున్నారని విమర్శించారు పెట్రోల్ రేట్లు పెంచ డం విద్యుత్ చార్జీలను పెంచడం వస్తువుల ధరలను పెంచడం వల్ల ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు ఈ సమా వేశంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు బి. రామాంజనేయులు శ్రామిక మహిళా కన్వీనర్ పి నిర్మల సిఐటియు జిల్లా నాయకులు ప్రభాకర్ నాగేశ్వరరావు విజయ్ సాయిబాబా నాగరాజు ఏం గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

ఫర్టిలైజర్, పెస్టిసైడ్స్ దుకాణాల యజమానుల ఇష్టారాజ్యం !

- నందికొట్కూరు మండలంలో అనుమతులు లేని కంపెనీ మందుల విక్రయాలు ?
- నకిలీ మందుల విక్రయాలతో నష్టపోతున్న రైతన్నలు
- నెలల తరబడి తనిఖీలు చేయని వ్యవసాయ అధికారులు ?
- గతంలో నకిలీ విత్తనాలు అమ్మిన వ్యాపారులపై
- నంద్యాల జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తాం
- సీపీఐ నంద్యాల జిల్లా నాయకులు రమేష్ బాబు

నందికొట్కూరు, జులై 02, (మనం న్యూస్) : రాష్ట్ర ముఖ్యమంత్రి వై ఎస్ జగన్ మోహన్ రెడ్డి రైతన్నల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్నప్పటికీ వ్యవసాయ అధికారులు మాత్రం నిమ్మకునేరెక్కినట్లు వ్యవహరిస్తూ పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా పని చేస్తున్నారు. దీని వల్ల రైతులు నకిలీ మందులు కొని తీవ్రంగా నష్టపోతున్నారు. ఏ రైతు ఎరువులను కొనుగోలు చేసిన ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ మందులు కొనుగోలు చేసిన రైతుల సంతకాలు తప్పనిసరిగా చేయాలి. అలాగే ముందుగా దుకాణాల్లో సేల్ పుస్తకాల్లో కొనుగోలు చేస్తున్న రైతుల వివరాలు నమోదుకు ముందుగా వ్యవసాయ అధికారులు అనుమతులు ఆ బుక్కు లో సంతకాలతో ఉండాలి. కానీ కొన్ని షాపుల వారు మాత్రమే అను మతులతో అమ్ముతున్నారని, మండలంలో చాలా దుకాణాలు అను మతులు లేకుండా ఇష్టారాజ్యంగా ఫెస్టిసైడ్ మందులు, ఫెర్టిలైజర్ ఎరువులు అమ్ముతున్నారని పలువురు విమర్శిస్తున్నారు. దీనివల్ల వ్యవ సాయ అధికారుల గ్రామాల్లో రైతులు నష్టపోతున్నారు. నంది కొట్కూరు మండల వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యంపై మనం న్యూస్ అందిస్తున్న ప్రత్యేక కథనం. నందికొట్కూరు పట్టణం, మండలంలో ఫర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణాలు దాదాపు 50కి పైగా ఉన్నాయి. ఈ దుకాణాలు వ్యాపారులు కొందరు మాత్రమే అనుమతులు ఉన్నాయని, చాలా దుకాణాలకు వ్యవసాయ అధికారుల అనుమతులు లేకుండా ఫెర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణాలు నిర్వహిస్తున్నట్లు ఆరోపణలు వినిపి స్తున్నాయి. అందుకు కారణం కేవలం మండల వ్యవసాయ అధికారులు తనిఖీలు నిర్వహించపోవడమే అందుకు కారణమని గ్రామాల్లో రైతులు, ప్రజా సంఘాల నేతలు చెబుతున్నారు. రాష్ట్ర ప్రభుత్వం మన రాష్ట్రంలో ఉన్న రైతులకు నాణ్యమైన ఎరువులు, విత్తనాలు విక్రయిస్తున్నారని చెబుతున్న ప్పటికీ అది పూర్తి స్థాయిలో అమలు జరగడం లేదు. వ్యాపారులు ప్రతి ఫర్టిలైజర్, పెస్టిసైడ్ దుకాణంలో స్టాక్ సేల్ రిజిస్టర్ వ్యవసాయ అధికారులతో అను మతులు పొంది ఎరువులు విక్రయించాలి. అలాగే రైతుల సంతకాలు సేల్ రిజిస్టర్ లో నమోదు చేయాలి. కానీ మండలంలోని గ్రామాల్లో, పట్టణంలో ఉన్న ఎరువుల దుకాణాల యజమానులు కొందరు వారికి ఇష్టమొచ్చినట్లు గా రైతుల పేర్లు నమోదు చేయకుండా, వ్యవసాయ అధికారుల అనుమతులు పొందకుండా ఇష్టారాజ్యంగా విక్రయాలు చేస్తున్నారు. గతంలో ఉన్న నియోజకవర్గ ప్రత్యేక తనిఖీ అధికారి నంది కొట్కూరు పట్టణంలో ప్రధాన రహదారి అయిన కర్నూలు గుంటూరు రహదారి, నంద్యాల రహదారి లో ఉన్న చాలా దుకాణాలు, రికార్డులు సక్రమంగా లేవని, ఈ పాస్ ద్వారా ఎరువులు విక్రయాలు జరపడం లేదని, స్టాక్ సేల్ బుక్కు లో వ్యవసాయ అధికారి సంతకాలు లేవని, రైతుల సంతకాలు లేకుండా బిల్లు బుక్కులు ఉన్నట్లు, ఓ ఫారం లో కొన్నింటినికి సంబంధించిన ఇన్ క్లూడ్స్ ఏమి చేయలేదని వ్యవసాయ అధికారుల తనిఖీల్లో గుర్తించారు. గతంలో పట్టణంలోని పలు షాపుల్లో తనిఖీల్లో కూడా పలు కంపెనీలకు సంబంధించిన ఎరువులకు సరైన పత్రాలు లేవని, దాదాపు రూ.10 లక్షలు విలువైన మందుల విక్రయాలు స్టాప్ సెల్ రాశారు. అంటే వ్యవసాయ అధికారుల నిర్లక్ష్యం కారణంగా రూ.10 లక్షలు విలువైన పత్రాలు సరిగలేని మందులు స్టాప్ సేల్ రాసి వదిలేశారు. పట్టణంలోని ఇంకా కొన్ని ఎరువుల దుకాణాల్లో చాలా వరకు అనుమతులు లేని మందులు, ఎరువులు, పెస్టిసైడ్ మందులు విక్రయాలు ఎంత మంది విక్రయాలు జరుపుతున్నారో అధికారుల విజ్ఞతకే వదిలేయాలని రైతులు ఆరోపిస్తున్నారు. అధికారులు నిర్లక్ష్యం ధోరణి వల్ల గత మూడేళ్ళుగా నకిలీ విత్తనాలు, ఎరువులు కొని చాలా మంది రైతులు ప్రతి ఏడాది లబోదిబోమంటున్నారు. కొందరు తెచ్చుకున్న అప్పులు చెల్లించలేక ఆత్మహత్యలకు పాల్పడుతున్నారు. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు స్పందించి పట్టణంలో అనుమతులు లేని మందులు అమ్ముతున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని, లైసెన్స్ లు లేని ఎరువుల, విత్తనాల దుకాణాల యజమానులపై విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని వివిధ గ్రామాల రైతులు కోరుతున్నారు.

అనుమతులు లేని దుకాణాలు సీజ్ చేయాలి : ఎం రమేష్ బాబు, సిపిఐ జిల్లా నాయకులు

నందికొట్కూరు పట్టణంలో, మండలంలో చాలా దుకాణాలు అనుమతులు లేకుండా, కనీస అర్హత లేకుండా ఎరువులు విక్రయిస్తు న్నారు. అనుమతులు లేకుండా విక్రయించే వారిపై చర్యలు తీసుకోవాలి. అనుమతులు లేని కంపెనీల మందులు, ఎరువులు విక్రయించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలి. ప్రతి ఏడాది నకిలీ విత్తనాలు అమ్ముతూ, సొమ్ము చేసుకుంటున్న దుకాణాలపై ప్రత్యేక నిఘా ఉంచి వారిపై చర్యలు తీసుకోవాలి. గతంలో నకిలీ విత్తనాలు అమ్మి రైతులను మోసం చేసిన దుకాణాల యజమానులపై జిల్లా కలెక్టర్ కు పిర్యాదు చేస్తాం.

పేదల సాగు భూములకు పట్టాలు ఇవ్వాలి

కర్నూలు సిటీ, జూన్ 02, మనం న్యూస్ : జిల్లా వ్యాప్తంగా పేదల సాగు చేసుకుంటున్న భూములకు, అనుభవంలో ఉన్న భూములకు అసైన్మెంట్ కమిటీ కమిటీ ఏర్పాటు చేసి పట్టాలు మంజూరు చేయాలని, ఆంధ్రప్రదేశ్ వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కె వి నారాయణ డిమాండ్ చేశారు. కార్మిక కర్షక భవనంలో సంఘం జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షుడు బి. వీరశేఖర అధ్యక్షతన జరిగింది, ఈ సందర్భంగా కె వి నారాయణ మాట్లాడుతూ, జిల్లాలో భూమిలేని నిరుపేదలు ప్రభుత్వ, బంజరు భూములను సాగు చేసుకుంటున్నారు, వైయస్సార్ కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చి, నాలుగు సంవత్సరాలు పూర్తయిన నేటికీ అసైన్మెంట్ కమిటీ జరపలేదు, నవరత్నాలు పెట్టినాడు తప్ప భూములు పంచుతాననేటువంటి పదాన్ని ముఖ్యమంత్రి, ఎక్కడ కూడా ఉపయోగించట్లేదని, పేదలు బడుగు బలహీన వర్గాల పైన ఆయనకి ఎంత ప్రేమ ఉందో దీన్ని చూస్తే అర్థమవుతుందని అన్నారు, ఇప్పటికే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు భూములు కబ్జాలు చేస్తా ఉన్న అడ్డగోలుగా బినామీ పేర్లతో రాయించుకుంటున్న జిల్లా అధికార యంత్రా ంగం గాని రాష్ట్ర ప్రభుత్వం గానీ నోరు మెదపకుండా కూర్చొని ఉన్నారు, ప్రజల ఓట్లు వేస్తే ముఖ్యమంత్రి అయ్యాడా ఎమ్మెల్యే కుటుంబ సభ్యులు ఓట్లేస్తే ముఖ్యమంత్రి అయ్యారా ముఖ్యమంత్రి గారు తెలుసు కోవాలని అన్నారు, ఇప్పటికైనా జిల్లాలు సాగులో ఉన్నటువంటి పేద లను, అర్హులైన వారిని గుర్తించి, అసైన్మెంట్ కమిటీలు ఏర్పాటు చేసి, వారందరికీ పట్టాలు మంజూరు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. జిల్లాలో పేదలు సాగు చేసుకుంటూ భూములకు పట్టాలు ఇవ్వాలని ఈనెల 4వ తేదీన మండల తహసిల్దార్ లకు వినతి పత్రాలు ఇవ్వాలని అన్నారు. రెవెన్యూ యంత్రంగా స్పందించకుంటే తరువాత దసరా వారి ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో జిల్లా ఉపాధ్యక్షులు కె లింగన్న, ఈ తిక్కన్న, బి నాగన్న, పి సురేంద్ర, కె వెంకట రాముడు, తదితరులు పాల్గొన్నారు.

భవన కార్మిక పోరాట యోధుడు శ్రీరాములు మూడవ వర్ధంతి

ఆదోని, జూలై 02, మనం న్యూస్ : సీనియర్ నాయకులు, భవన నిర్మాణ కార్మిక సంఘం నాయకు కీర్తిశేషులు శ్రీరాములు మూడవ వర్ధం తి స్థానిక పార్టీ కార్యాలయంలో సిపిఐ, పట్టణ మండల కార్యదర్శులు సుదర్శన్, కల్లుబావి రాజు ఆధ్వర్యంలో ఆదివారం చిత్రపటానికి పూల మాలలు వేసి సిపిఐ,ప్రజాసంఘాల నాయకులు ఘనంగా నివాళుల ర్పించారు. సిపిఐ సీనియర్ నాయకులు హుస్సేన్ అధ్యక్షతన జరిగిన సభకు ముఖ్య అతిథులుగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అజయ్ బాబు,జిల్లా సమితి సభ్యులు వీరేష్ పాల్గొని మాట్లాడారు.1980లో శ్రీరాములు సిపిఐ పార్టీ విధానాలకు ఆకర్షితులై ఆనాటి జిల్లా కార్యదర్శి చదువుల రామయ్య, ఓబి బాల నాగన్న నాయకత్వంలో పార్టీలో చేరి కార్మికులు కర్షకులు పేద బడుగు బలహీన వర్గాల హక్కుల సాధన కోసం పోరాటాలు చేసిన ఘనత శ్రీరాములకు దక్కిందన్నారు. మరాటికేరి ప్రాంతంలో భవన నిర్మాణ కార్మిక సంఘం కమిటీని స్థాపించి నిర్మాణ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం పోరాటాలు చేశారని గుర్తు చేశారు. మరాఠిగిరి వడ్డే గిరి బోయగిరి కాలనీలలో నివాసమున్న నిరాశ్రయులకు ఇంటి స్థలాలను కేటాయించాలని భూ పోరాటం చేసిన విషయాన్ని చెప్పుకొచ్చారు. రెండు దఫాలుగా సిపిఐ పార్టీ సింబల్ తో కౌన్సిలర్ గా పోటీ చేసి మూడవసారి మరాటి గేర్ 31 వ వార్డు కౌన్సిలర్ గా ఎన్నికైనరాన్నరు. మూడు సంవత్సరాల క్రితం శ్రీరాములు ఆకస్మా త్తుగా మరణించడం పార్టీ ప్రజాసంఘాలకు తీరనిలోటనే, శ్రీరాముల కుటుంబానికి సిపిఐ పార్టీ ఎప్పటికీ అండగా నిలుస్తుందని భరోసా ఇచ్చారు. శ్రీరాములు వర్ధంతి సభకు ఏఐటీయూసీ పట్టణ అధ్యక్ష కార్య దర్శులు భీమేష్, వెంకన్న, భాను నిర్మాణ కార్మిక సంఘం నాయకులు వడ్డే రాము,లక్ష్మీనారాయణ, ప్రకాష్, కుమారస్వామి, యువరాజు, నాగరాజు, రవి తదితరులు పాల్గొన్నారు.

మంచి కార్యక్రమాలకు టీజీవి గ్రూపు సహకారం ఎప్పటికి ఉంటుంది

- ఐ.ఎం.ఏ నూతన భవనం ప్రారంభోత్సవంలో పాల్గొన్న టిజి భరత్

కర్నూలు సిటీ, జూన్ 02, మనం న్యూస్ : మంచి కార్యక్రమాలకు టీజీవి సంస్థల సహకారం ఎప్పటికీ ఉంటుందని టీజీవి సంస్థల చైర్మన్ టిజి భరత్ అన్నారు. కర్నూలు నగరంలోని డాక్టర్స్ కాలనీలో నూతనంగా నిర్మించిన ఇండియన్ మెడికల్ అసోసియేషన్ భవనం ప్రారంభోత్సవంలో టీజీ భరత్ పాల్గొన్నారు. టిజీవి సంస్థల తరఫున ఈ భవన నిర్మాణానికి 50 లక్షల రూపాయలని ఇదివరకే విరాళంగా అందించారు. ఏఐజి హాస్పి టల్స్ చైర్మన్ డాక్టర్ నాగేశ్వర్ రెడ్డి తో కలిసి ప్రారంభోత్సవ కార్య క్రమంలో టిజి భరత్ పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమా వేశంలో టీజీ భరత్ మాట్లాడుతూ వైద్యులు కనిపించే దేవుళ్ళు అన్నారు. కర్నూలు వైద్య కళాశాలకు ఎంతో పేరు ఉందని.. అలాంటిది ఇంతవరకు కర్నూల్లో ఐఎంఏకు భవనం లేకపోవడం దురదష్టం అన్నారు. ఇప్పటికైనా నూతన భవనం నిర్మించుకోవడం చాలా సంతోషంగా ఉందన్నారు. ఐఎంఏ భవన నిర్మాణంలో టీజీవి గ్రూప్ సహకారం ఉండటం ఎంతో సంతోషంగా ఉందన్నారు. ప్రపంచవ్యాప్తంగా పేరుగాంచిన గ్యాస్ట్రో ఎంటరాలజీ వైద్యులు నాగేశ్వర్ రెడ్డి ఈ కార్యక్రమానికి హాజరవడం గొప్ప విషయమన్నారు. కరోనా సమయంలో ఎంతోమంది ప్రాణాలను ఏఐజి హాస్పిటల్ బ్రతికించిందన్నారు. ఐఎంఏ భవన నిర్మాణానికి సహ కరించిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలుపుతున్నట్లు భరత్ అన్నారు. ఇక వైద్యులు కూడా వైద్యశాస్త్రంలో రీసెర్చు చేసేందుకు నెలకు ఒక్క రోజైనా కేటాయించాలని టిజి భరత్ సూచించారు. ఇక ప్రజల కోసం మంచి పనులు చేసేందుకు తమ టీజీ సంస్థలు ఎప్పుడూ ముందుం టాయని ఆయన చెప్పారు. అందరి ఆశీస్సులు ఉంటే సేవా కార్యక్రమాలు విస్తతంగా చేయవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో ఐఎంఏ అసోసియేషన్ సభ్యులు, ప్రముఖ వైద్యులు, తదితరులు పాల్గొన్నారు.

కర్నూల్ జిల్లా టీడీపీ అధ్యక్షుడిగా బిటి నాయుడు ఎంపికపై హర్షం

హోలగుంద, జూలై 2, మనం న్యూస్ : కర్నూల్ జిల్లా టీడీపీ అధ్యక్షులుగా బి.టి నాయుడు ఎన్నికవ్వడం టిడిపి కార్యకర్తలకే కాదు 7 లక్షల వాల్మీకిలను గౌరవిం చడం అని, కర్నూలు టీడీపీ అధ్యక్షు డుగా బి.టి నాయుడుని నియమిం చినందుకు టిడిపి జాతీయ అధ్యక్షు లు నారా చంద్రబాబు నాయుడుకి, అలాగే రాష్ట్ర అధ్యక్షులు అచ్చేన్నా యుడుకి హోలగుంద మండల కన్వీనర్ డాక్టర్ తిప్పయ్యా కతజ్ఞతలు తెలియజేశారు. ఆది వారం హోలగుంద మండల కేంద్రము లోని టీడీపీ కార్యాలయంలో కన్వీనర్ డాక్టర్ తిప్పయ్యా మాట్లాడుతూ, ఈ రాష్ట్రంలో ఉన్నటువంటి గతంలో బోయ లను సత్యాపాల్ కమిటీ వేసి వాల్మీకులను ప్రాంతీయ వ్యత్యా సం తొలగించాలని తీర్మానం చేసి కేంద్రానికి పంపడం జరి గింది. కావున తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో అదే విధంగా జిల్లాలో తెలుగుదేశం పార్టీ జెండా ఎగరవేస్తామని ఈ సంద ర్భంగా ఆయన అన్నారు. అలాగే 2024 లో జరిగే సార్వత్రిక ఎన్నికల్లో తెలుగుదేశం పార్టీ ఘన విజయం సాధించడం ఖాయమని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం వాల్మీకులకు ఎస్టీ జాబితాలో చేర్చాలని ఆయన చంద్రబాబు నాయుడుని కోరడమైనది అని ఆయన అన్నారు.

నేడు వైఎస్సార్ సెంటినరీలో జగనన్నకు చెబుదాం

- స్పందన'' కార్యక్రమం
- జిల్లా కలెక్టర్ డా. మనజిర్ జిలాని సమూన్

నంద్యాల, జూలై 2, మనం న్యూస్ : ప్రజల నుంచి ఫిర్యా దులను స్వీకరించి వాటిని పరిష్కరించేందుకు ఈ సోమవారం నంద్యాల పట్టణం కలెక్టరేట్ లోని వైఎస్సార్ సెంటినరీ హాలులో వినూత్న తరహాలో ''జగనన్నకు చెబుదాం – స్పందన'' కార్య క్రమం ఉంటుందని జిల్లా కలెక్టర్ డా.మనజిర్ జిలాని సమూ న్ ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రజల నుంచి ఫిర్యా దులు స్వీకరించే స్పందన కార్యక్రమానికి జులై 03వ తేదీ ఉదయం 9-30 గంటలకు జిల్లాధికారులందరూ హాజరు కావాలని కలెక్టర్ తెలిపారు. అలాగే జిల్లా కేంద్రంతో పాటు మండల, నియోజకవర్గ, డివిజన్ స్థాయిలో కూడా యథా తథంగా ''జగనన్నకు చెబుదాం – స్పందన'' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు ఆయన ఆ ప్రకటనలో పేర్కొన్నారు.

గురు పౌర్ణమికి ఏర్పాట్లు

వెల్దుర్తి, జూలై 02, (మనం న్యూస్) : స్థానిక జర్నలిస్టు కాలనీలోని సద్గురు సాయినాథ దేవాలయంలో సోమవారం జరగనున్న గురు పౌర్ణమి వేడుకలకు ఆలయాన్ని ముస్తాబు చేస్తున్నారు. గురు పౌర్ణమి సందర్భంగా వెల్దుర్తి కి చెందిన ఒక భక్తురాలు సాయిబాబా వెండి విగ్రహం, అభిషేకానికి ఉపయోగపడే వెండి జల్లెడ కడియం అందిస్తున్నారు. గురు పౌర్ణమి కావడంతో వేకువజామున స్వామివారికి హారతి, అభిషేకం, భక్తులకు స్వామివారి స్పర్శ దర్శనం ఏర్పాటు చేశారు. సాయంత్రం పల్లకీ సేవ ఉంటుందని నిర్వాహకులు తెలిపారు.

ఆసియా గేమ్స్ బరిలో నిఖత్ జరీన్..

మిగతా 12 మంది బాక్సర్లు వీళ్లే..?

రెండు సార్లు ప్రపంచ చాంపియన్, తెలంగాణ బిడ్డ నిఖత్ జరీన్ మరో మెగా టోర్నమెంట్కు సిద్ధమవుతోంది. చైనాలో జరగనున్న 19వ ఆసియా గేమ్స్లో ఈ యువ సంచలనం పోటీ పడనుంది. టోర్నీకి సమయం దగ్గర పడడంతో ఈరోజు బాక్సింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా పురుషులు, మహిళలతో కూడిన 13 మంది బాక్సర్ల బృందాన్ని ప్రకటించింది. అందులో జరీన్తో పాటు ఆరు సార్లు ఆసియా చాంపియన్ శివ్ థాపా , ఒలింపిక్ మెడల్ గెలిచిన లొవ్లినా బొర్గోహైన్ ఉన్నారు.

భారత బాక్సింగ్ సమాఖ్య అధ్యక్షుడు అజయ్ సింగ్ మాట్లాడుతూ.. ఈసారి మనవాళ్లు మరోసారి దేశం గర్వించేలా చేస్తారని అన్నాడు. 'ప్రతిష్ఠాత్మకమైన ఆసియా గేమ్స్ కోసం ఈ 13మంది బాక్సర్ల బృందం అహర్నిశలు శ్రమించింది. వీళ్లంతా మనదేశం గర్వించేలా చేస్తారనడంలో నాకు ఎలాంటి సందేహం లేదు. భారత దేశం కొన్నాళ్లుగా బాక్సింగ్లో ప్రకంపనలు సృష్టిస్తోంది. ప్రతిభావంతులైన మన బాక్సర్లు రింగ్లో ఆధిపత్యం చెలాయిస్తూ వస్తున్నారు. ఈసారి కూడా వీళ్లు జోరు కొనసాగించాలని కోరుకుంటున్నా. బాక్సింగ్ ఫెడరేషన్ తరపున ప్రతి ఒక్కరికి ఆల్ ది బెస్ట్ చెప్తున్నా' అని అజయ్ సింగ్ తెలిపాడు.

ఈ ఏడాది ఆసియా గేమ్స్ సెప్టెంబర్ 23న ప్రారంభమై, అక్టోబర్ 8న ముగుస్తాయి. రెండు సార్లు ప్రపంచ చాంపియన్గా నిలిచిన నిఖత్ 50 కిలోల విభాగంలో సత్తా చాటేందుకు ఉవ్విళ్లూరుతోంది. ఒలింపిక్స్లో కాం స్య పతకంతో మెరిసి లొవ్లీనా 75 కిలోల విభాగంలో, శివ్ థాపా 63.5 కిలోల విభాగంలో పోటీ పడనున్నారు. తాష్కెంట్లో జరిగిన పురుషుల ప్రపంచ చాంపియన్షిప్లో కాంస్యం నెగ్గిన దీపక్ భోరియా 51 కిలోల కేటగిరీలో, నిశాంత్ దేవ్ 71 కిలోలో కేటగిరీలో బరిలోకి దిగనున్నారు.

సంజీత్ కుమార్, నరేందర్ బెర్వాల్.. ఈ ఇద్దరూ 92 కిలోల విభాగంలో ఆడనున్నారు. యువ సంచలనం సచిన్(57 కిలోలు), మూడు సార్లు నేషనల్ చాంపియన్ లక్ష్య చహర్(80 కిలోలు), ప్రవీణ్ హుడా(57) జైస్మినే లంబోరియా(60), అరుంధతీ చౌదరీ(66) పతకంపై ఆశలు రేపుతున్నారు.

పురుషుల బృందం : దీపక్(51 కిలోలు), సచిన్(57 కిలోలు), శివ్ థాపా(63.5 కిలోలు), నిశాంత్ దేవ్(71 కిలోలు), లక్ష్య చాహర్(80 కిలోలు), సంజీత్(92 కిలోలు), నరేందర్(92 కిలోలు).

మహిళల బృందం : నిఖత్ జరీన్(50 కిలోలు), ప్రీతి(54 కిలోలు), ప్రవీణ్ (57 కిలోలు), జైస్మినే(60 కిలోలు), అరుంధతీ చౌదరీ(66 కిలోలు), లొవ్లినా బొర్గోహైన్ (75 కిలోలు).

ఇంకా లండన్లోనే కోహ్లీ..

విండీస్కు ఎప్పుడొస్తాడో? అని ఫ్యాన్స్ అనుమానం!

వెస్టిండీస్తో టెస్టు సిరీస్ కోసం దాదాపు టీమిండియా సభ్యులందరూ అక్కడకు చేరుకున్నారు. కానీ విరాట్ కోహ్లీ మాత్రం ఇంకా లండన్లోనే తన భార్యతో కలిసి హాలీడేస్ ఎంజాయ్ చేస్తున్నాడు. వెస్టిండీస్ వెళ్లిన బృందం కూడా ఇంకా తమ ప్రాక్టీస్ మొదలు పెట్టలేదు. దీంతో కోహ్లీ ఇంకా అక్కడకు వెళ్లలేదు. లండన్లోనే భార్యతో కలిసి షికార్లు కొడుతున్నాడు. తాజాగా వీళ్లిద్దరూ కలిసి ఒక హోటల్లో ఫుడ్ ఎంజాయ్ చేశారు. దీనికి సంబంధించిన ఫొటోను కోహ్లీ భార్య, బాలీవుడ్ భామ అనుష్క శర్మ తన ఇన్స్టాలో షేర్ చేసింది. దీనికి 'ఫుల్ ఎంజ్వే' అంటూ క్యాప్షన్ తగిలించింది. వీళ్లిద్దరూ కలిసి ఎంజాయ్ చేసిన ఫుడ్ ఐటమ్స్ ఫొటోలు కూడా ఆమె షేర్ చేసింది. ఇప్పుడు ఈ ఫొటోలు నెట్టింట తెగ వైరల్ అవుతున్నాయి. కోహ్లీ వెస్టిండీస్ ఎప్పుడు చేరుకుంటాడో అని ఫ్యాన్స్ అనుమానిస్తున్నారు. కోహ్లీ చివరగా డబ్ల్యూటీసీ ఫైనల్ ఆడాడు. ఈ మ్యాచ్లో తొలి ఇన్నింగ్స్లో స్టార్క్ వేసిన బంతి అనూహ్యంగా బౌన్స్ అవడంతో అవుటైపోయాడు. రెండో ఇన్నింగ్స్లో హాఫ్ సెంచరీకి చేరువైన అతను.. జట్టును గెలిపించడంలో విఫలమయ్యాడు. రహానేతో కలిసి అతను జట్టును ఆదుకుంటాడని ఫ్యాన్స్ భావించారు. కానీ స్కాట్ బోలాండ్ బౌలింగ్లో రెక్లెస్ షాట్ ఆడి పెవిలియన్ చేరాడు. ఈ ఏడాది ఆరంభం నుంచి వైట్ బాల్ క్రికెట్లో మంచి ఫామ్ కనబరుస్తున్న కోహ్లీ.. రెడ్ బాల్ క్రికెట్లో ఇంకా తన పూర్వపు బెస్ట్ స్థాయి అందుకోలేదనే చెప్పాలి. ఈ క్రమంలో విండీస్తో జరిగే టెస్టు సిరీస్ అతని కెరీర్కు చాలా కీలకం కానుంది. పుజారా వంటి సీనియర్పై ఇటీవలే సెలెక్టర్లు వేటు వేసిన నేపథ్యంలో.. ఈ సిరీసులో కనుక రాణించకపోతే కోహ్లీని టెస్టు జట్టు నుంచి తొలగించినా ఆశ్చర్యం లేదు.

నేడు మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి

రిలీజ్ డేట్ అనౌన్స్మెంట్

టాలీవుడ్ యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో నవీన్ పోలిశెట్టి, స్టార్ హీరోయిన్ అనుష్క శెట్టి ప్రధాన పాత్రల్లో, మహేష్ బాబు పి. రచన, దర్శకత్వంలో రూపొందుతున్న చిత్రం మిస్ శెట్టి మిస్టర్ పోలిశెట్టి. యూవీ క్రియేషన్స్ బ్యానర్పై వంశీ ప్రమోద్లు నిర్మిస్తున్న ఈ చిత్రానికి రధన్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం నుండి విడుదలైన ప్రచార చిత్రాలకి ప్రేక్షకుల నుండి మంచి రెస్పాన్స్ వచ్చింది. అయితే మేకర్స్ తాజాగా ఈ చిత్రంకి సంబందించిన ఇంట్రెస్టింగ్ అప్డేట్ను విడుదల చేయడం జరిగింది. ఈ చిత్రం రిలీజ్ డేట్పై నేడు అనౌన్స్మెంట్ ఉంటుంది అని సరికొత్త పోస్టర్ ద్వారా వెల్లడించారు. నేడు మధ్యాహ్నం 1:35 గంటలకు ఈ అనౌన్స్మెంట్ రానుంది. తెలుగుతో పాటుగా, తమిళం, కన్నడ, మలయాళ భాషల్లో రిలీజ్ కానున్న ఈ చిత్రం పై సర్వత్రా ఆసక్తి నెలకొంది.

ఉస్తాద్ భగత్ సింగ్

నుండి ఇంట్రెస్టింగ్ అప్డేట్

పవర్ స్టార్ పవన్ కళ్యాణ్ హీరోగా, స్టార్ డైరెక్టర్ హరీష్ శంకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న ఔట్ అండ్ ఔట్ మాస్ యాక్షన్ ఎంటర్ టైనర్ ఉస్తాద్ భగత్ సింగ్. గతంలో వీరి కాంబినేషన్లో గబ్బర్ సింగ్ చిత్రం వచ్చింది. ఈ చిత్రం తెలుగు సినీ పరిశ్రమలో ఎలాంటి సెన్సేషన్ క్రియేట్ చేసిందో అందరికీ తెలిసిందే. ఈ చిత్రం నుండి విడుదల అయిన ప్రచార చిత్రాలకి ఇప్పటికే ప్రేక్షకుల నుండి, అభిమానుల నుండి సూపర్ రెస్పాన్స్ వచ్చింది. అయితే ఈ చిత్రంకి సంబందించిన మరొక ఇంట్రెస్టింగ్ అప్డేట్ ను మేకర్స్ తాజాగా వెల్లడించారు.

ఉస్తాద్ భగత్ సింగ్కి సంబందించిన నెక్స్ట్ షెడ్యూల్ ప్రారంభం కానున్నట్లు మేకర్స్ సరికొత్త పోస్టర్ల ద్వారా వెల్లడించారు. కొన్ని విషయాలు, కొన్ని బంధాలు ఎప్పటికీ మారవు అని గబ్బర్ సింగ్ చిత్రం చిత్రీకరణ సమయం లోని కొన్ని ఫోటోలు, ఉస్తాద్ భగత్ సింగ్ చిత్రీకరణకి సంబందించిన కొన్ని ఫోటోలు జత చేస్తూ షేర్ చేశారు. ఒక పక్క పవన్ కళ్యాణ్ వారాహి విజయ యాత్ర లో బిజీగా ఉంటూనే, షెడ్యూల్ను ప్లాన్ చేసినట్లు తెలుస్తోంది. ఈ చిత్రం లో శ్రీలీల హీరోయిన్గా నటిస్తుండగా, రాక్ స్టార్ దేవిశ్రీ ప్రసాద్ సంగీతం అందిస్తున్నారు. ఈ చిత్రం పై ప్రేక్షకుల్లో, అభిమానుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి.



విక్రమ్ తంగళాన్

రిలీజ్పై లేటెస్ట్ ఇన్ఫో.!

కోలీవుడ్ స్టార్ హీరో చియాన్ విక్రమ్ హీరోగా నటించిన రీసెంట్ భారీ చిత్రం పొన్నియిన్ సెల్వన్ 2 తో అయితే ఈ ఏప్రిల్ లో పాన్ ఇండియా ఆడియెన్స్ ని పలకరించాడు. ఇక ఈ చిత్రం తర్వాత మరో టాలెంటెడ్ దర్శకుడు పా రంజిత్ తో చేస్తున్న సినిమా తంగళాన్. మరి యూనివర్సల్ కాన్సెప్ట్ తో తెరకెక్కిస్తున్న ఈ చిత్రం కూడా పాన్ ఇండియా రిలీజ్ కానుండగా మేకర్స్ మంచి బజ్ ని అయితే తీసుకొస్తున్నారు.ఇక ఇదిలా ఉండగా ఈ సినిమా రిలీజ్ పై అయితే కోలీవుడ్ వర్గాలు లేటెస్ట్ సమాచారం అందిస్తున్నారు. ఈ సినిమాని మేకర్స్ అయ్యితే వచ్చే ఏడాది సంక్రాంతి బరిలో దింపాలని చూస్తున్నారట. పాన్ ఇండియా వైడ్ తమకది కరెక్ట్ సమయం అని వారు భావిస్తున్నారు. మరి ఈ చిత్రం ఆస్కార్ అవార్డు కూడా అందుకునే పొటెన్షియల్ ఉందని మేకర్స్ అంటున్నారు మరి ఇదెలా ఉంటుందో చూడాలి.

Printed and Published by VUPPARI RAMESH KUMAR on behalf of Navatharam Publications Private Limited, Printed at Akshara Printers, Jana chaitanya Colony, Plot No.47, Tiruchanoor Road, Tirupathi (AP), And Published at H.No. 23-3-46, 1st Floor, Katamaraju vari Veedhi, Amaravathi Road, Naidupet, Guntur (District), AP-522002. CHIEF EDITOR: VUPPARI RAMESH KUMAR. RNI Reg No.APTEL/2016/73939. Phone No.040-27819999. E-mail Id: editor@manamnews.com.